


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
నవంబరు 27, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-



## ఇందిరమ్మ రాజ్యంలో అన్నీ చీకటి రోజులే

- 'ఏపీ పాలకులకంటే తెలంగాణ కాంగ్రెస్ నేతలే ఎక్కువ ముంచారు'
- 'తెలంగాణ తెచ్చింది ఎవరు? 24 గంటల కరెంట్ ఇచ్చింది ఎవరు?
- ఎవరి చేతిలో అధికారం ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందో ప్రజలు తెలుసుకోవాలి
- ఎవరు నిజమైన సిపాయిలో ప్రజలు గుర్తించాలి
- నీళ్ల పన్ను లేని రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే
- యాభై ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏం చేయలేదు
- రైతు బంధు గురించి ఎవరైనా ఆలోచించారా?
- పదేళ్ల కష్టం బూడిదలో పోసిన పన్నీరైతది..
- కాంగ్రెస్ వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తమని అంటున్నడు

గతంలో ఏపీ పాలకులకంటే తెలంగాణ కాంగ్రెస్ నేతలే ఎక్కువ ముంచారని సీఎం కేసీఆర్ ఆరోపించారు. ఇందిరమ్మ కాలంలో జగిత్యాలను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించారని గుర్తుచేశారు. ఇందిరమ్మ రాజ్యంలో లక్షల మందిని జైళ్లలో ఉంచారని మండిపడ్డారు. అలాంటి ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తెస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని చెప్పారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనకు తేడా ఏంటో ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. 'తెలంగాణ తెచ్చింది ఎవరు? 24 గంటల కరెంట్ ఇచ్చింది ఎవరు?. ఎవరి చేతిలో అధికారం ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందో ప్రజలు తెలుసుకోవాలి. ఎవరు నిజమైన సిపాయిలో ప్రజలు గుర్తించాలి. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని చీకటి రోజులే. ఏం మేలు జరిగిందని మళ్లీ ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. నీళ్ల పన్ను లేని రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే.' అని సీఎం కేసీఆర్ చెప్పారు. రైతు బంధు దుబారా అని కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారు.. రైతు బంధు ఉండాలా? వద్దా..? అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. రైతు బంధును రూ.16 వేలు చేస్తామని ప్రకటించారు. ధరణి స్థానంలో భూమాత తెస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు.. కానీ అది భూమాత కాదు భూమేత అని ఎద్దేవా చేశారు. ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యమేనని చెప్పారు. కాంగ్రెస్ మాటలు నమ్మితే అంతా ఆగమాగమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రావాల్సిన పరిణితి రాలేదని సీఎం కేసీఆర్ అన్నారు. ఎన్నికలు వచ్చాయని ఆగమాగం కావొద్దని ప్రజలకు -మిగతా3లో



### ఉత్తరకాశీ సొరంగం రెస్క్యూ ఆపరేషన్‌లో సైన్యం ఎంట్రీ

- సొరంగంలో ఇరుక్కుపోయిన ఆగర్ యంత్రం భాగాన్ని బయటకు తొలగించే పనుల్లో నిమగ్నమైన సైన్యం
- కొండ పైభాగానికి తరలిస్తున్న తమ పరికరాలు
- కార్మికులను రక్షించడానికి కొన్ని వారాలు పట్టవచ్చని నిపుణులు భావన

## తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

- కాంగ్రెస్‌ది సుల్తాన్ పరిపాలన.. బీఆర్ఎస్‌ది నిజాం పాలన
- అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారు
- ఫామ్‌హౌజ్‌లో పడుకునే ముఖ్యమంత్రి మనకు అవసరమా?
- 26/11 దాడుల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు
- చేతకాని అసమర్థ నాయకులు దేశాన్ని పాలిస్తే ఇలానే ఉంటుంది
- బహిరంగ సభలో ప్రధాని మోదీ



తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ప్రధాని మోదీ అన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండి పడ్డారు. సచివాలయానికి వెళ్లని సీఎం మనకు అవసరమా? అని ప్రశ్నించారు. ఫామ్‌హౌజ్‌లో పడుకునే ముఖ్యమంత్రి మనకు అవసరమా? అని సీఎం కేసీఆర్‌ను విమర్శించారు. ఈటలకు బయపడే సీఎం కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తూప్రాన్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ -మిగతా3లో



## కేసీఆర్‌జీ కాళేశ్వరంలో ఎంత దోచావు

- 'కేసీఆర్‌జీ నువ్వు కాళేశ్వరంలో ఎంత దోపిడీ చేశావో చెప్పు
- మీరు తెలంగాణ ఇరిగేషన్ మినిస్టర్..
- కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల దోపిడీ చేశావని కాంగ్రెస్ ఆరోపిస్తోంది'
- కాంగ్రెస్‌ను ఓడగొట్టేందుకే బలం లేకపోయినా ఎంఐఎం పలు రాష్ట్రాల్లో పోటీ చేస్తోంది
- కాంగ్రెస్ వచ్చాక ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం
- బీజేపీ, బీఆర్ఎస్ డ్రామాలో ఎంఐఎం చేరింది.
- ల్యాండ్.. శాండ్.. మైన్స్.. వైన్స్ అంతా కేసీఆర్ కుటుంబం చేతిలో ఉంది
- ధరణి పోర్టల్‌ను గుప్పెట్లో పెట్టుకొని పేదల భూములను లాక్కున్నారు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

'కేసీఆర్‌జీ నువ్వు కాళేశ్వరంలో ఎంత దోపిడీ చేశావో చెప్పు. మీరు తెలంగాణ ఇరిగేషన్ మినిస్టర్. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల దోపిడీ చేశావని కాంగ్రెస్ ఆరోపిస్తోంది' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా -మిగతా3లో

## వారిని గెలిపించేందుకు కాంగ్రెస్ డమ్మీలను పెట్టింది



- తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తాం
- దమ్మున్న నాయకుడు కేసీఆర్.. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తి
- నవంబర్ 29న బీఆర్ఎస్ శ్రేణులు ఎక్కడవారు అక్కడ దీక్షా దివస్‌ను పాటించాలి
- కర్ణాటక కాంగ్రెస్ నాయకులను తెలంగాణ ప్రజలు పట్టించుకోరు
- మంత్రి కేటీఆర్

తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, దమ్మున్న నాయకుడు కేసీఆర్.. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. నవంబర్ 29న బీఆర్ఎస్ శ్రేణులు ఎక్కడవారు అక్కడ దీక్షా దివస్‌ను పాటించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. "ధర్మపురి అరవింద్, బండి సంజయ్, -మిగతా3లో

### ఆ తేదీల్లో ఎక్కువ.. ఈ తేదీల్లో తక్కువ పుట్టినరోజులు!

వివరాలు 2లో..

## కేసీఆర్ పాలనకు చరమగీతం పాడుదాం

- కేసీఆర్ మిమ్మల్ని కట్టుబానిసల కంటే హీనంగా చూశారు
- నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు
- ఎవరైనా కాంగ్రెస్ కార్యకర్తలు జోలికొస్తే చూస్తూ ఊరుకోం



నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మహబూబ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ..."పాలమూరులో యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి 25వేల ఓట్ల మెజారిటీ రావాలి. కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. ఎవరైనా కాంగ్రెస్ కార్యకర్తలు జోలికొస్తే చూస్తూ ఊరుకోం. పాలమూరులో కాంగ్రెస్ పార్టీకి 14 కు 14 స్థానాల్లో గెలిపించండి. తెలంగాణ రాష్ట్రంలో 100 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత నాది. సీఎం కేసీఆర్ లక్ష కోట్లు దోచుకున్నాడు.. పదివేల ఎకరాలు -మిగతా3లో

# కోమటిరెడ్డిని గెలిపించుకుందాం మునుగోడును అభివృద్ధి చేసుకుందాం

## అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే
## కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే.. "కారు" చీకట్లు తొలగుతాయి



వలిగొండ వార్త.మిర్రర్ నవంబర్ 26దాతృత్వం కలిగిన దాన కర్ణుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కౌన్సిలర్ కాసర్ల మంజుల, కాసర్ల శ్రీనివాస్ రెడ్డినవంబర్ 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని తీర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజులారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాసరెడ్డి దంపతులు అన్నారు,మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేస్తూ ఎన్నికల ప్రక్రియ మొదలైన దగ్గర నుండి ఆలుమగలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారాన్ని చేస్తూ అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని, ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పడని, దళితులకు మూడు ఎకరాల భూమి, లక్ష రూపాయల రుణమాఫీ, నిరుద్యోగ సమస్యను గాలికి వదిలేసారని విమర్శించారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. ఆనాడు సబ్సిడీ కింద రైతులకు ఎరువులు,వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ పైపులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ వంటి సర్వీసులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదవాడికి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు.పల్లెలు అభివృద్ధి చెందాలంటే, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు,దొరల పాలన పోయి దొరలాగా బతకాలంటే ఇందిరమ్మ రాజ్యమే రావాలని అన్నారు,దాతృత్వంలో దాన కర్ణుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డిమాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవిలో ఉన్నప్పుడు లేనప్పుడు ఎన్నో కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించి వారిని ఆదుకున్నాడని చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు,నియోజకవర్గం లో ఎంతమంది నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపిన ధీవిటి రాజగోపాల్ రెడ్డి అన్నారు,ఎంతో మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇప్పటికీ వారు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ప్రాణదాతగా కోమటిరెడ్డి నిలబడ్డారని గుర్తు చేశారు,కరోనా సమయంలో అనేక సమస్యలతో సతమతం అవుతున్న వారికి ఆపద కాలంలో నేనున్నానంటూ ముందుకు వచ్చి చేయూతని అందించి, దాతృత్వం కలిగిన దానకర్ణుడుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలిచాడని అలాంటి గొప్ప వ్యక్తి



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మునుగోడు గడ్డపైగెలిపించుకుందామని అన్నారు.చేతికి ఎముక లేని దాన కర్ణుడిగా పేరుగాంచిన రాజగోపాల్ రెడ్డిని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు,మునుగోడు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు,మార్పు రావాలి కాంగ్రెస్ పార్టీ రావాలి,7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజులారెడ్డి ప్రజల్లో మార్పు రావాలి కాంగ్రెస్ పార్టీ గెలవాలి కాంగ్రెస్ మేనిఫెస్టో లోని సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడు అందుకోవాలి అని చౌటుప్పల్ 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజులారెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ నేనని ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని కౌన్సిలర్ కాసర్ల మంజులా రెడ్డి అన్నారు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాలు భూమి, ఇంటికో ఉద్యోగం, పేదలకు ఇళ్ల స్థలాలు, ఏకకాలంలో రుణమాఫీ వంటి హామీలు ఇచ్చిన సీఎం కేసీఆర్ వాటిని పూర్తిగా మర్చిపోయారని అన్నారు,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, అలాగే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలు ఈ పథకం ద్వారా లభిస్తాయి అని తెలిపారు.రైతు భరోసా ద్వారా రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12000 వేల రూపాయలు, వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ వంటి సౌకర్యాలు అందుతాయని అన్నారు,అలాగే గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 250 యూనిట్లు ఉచిత విద్యుత్,ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల సౌకర్యం,దాంతోపాటు తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం అందుతుందని అన్నారు. యువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్య భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ సౌకర్యం,వృద్ధులకు చేయూత పింఛన్ ద్వారా 4000 రూపాయలు,రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ద్వారా 10 లక్షల రూపాయల వంటి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి నిరుపేద కుటుంబానికి అందుతాయని తెలిపారు,మునుగోడు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు,భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీనిగెలిపించుకుందామని మునుగోడును అభివృద్ధి చేసుకుందామని కౌన్సిలర్ కాసర్ల మంజుల రెడ్డి తెలిపారు.



## కుంభం గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 26యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రచార నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరుగుతు, ప్రతి ఒక్క ఓటరుకు సోనియా గాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి,చెయ్యి గుర్తు మీద ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సలి గంజి బిక్షపతి ఎంపీటీసీ నీలం లలితా బాబురావు చిల్లర స్వామి ఉప సర్పంచ్ ఏనుగుల ఐలయ్య పాలకుర్ల,మల్లేశం, పాలకూర్ల,మచందర్ గౌడ్ పాలకుర్ల అంజయ్య పులగుర్ల లింగారెడ్డికోమటిరెడ్డి మల్లారెడ్డి,సలిగంజి పృథ్వి ఏనుగుల ఉమేష్ ఏనుగుల విష్ణు పాల్గొన్నారు.



## పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు తథ్యం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 26యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కీసర్లఉపేంద్ర సత్తిరెడ్డి గాజుల అంజయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు గ్రామ ప్రజలు పైళ్ల శేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి రమేష్ పాలకుర్ల యాదయ్య గుండు స్వామి మట్టి పెల్లి వెంకటేశం కట్ట సురేష్ మేడి పరమేష్ పాలకూర ఎల్లయ్య గాజుల వెంకటేశం సంగిశెట్టి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## పైళ్ళగెలుపు ఖాయం
## బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం.

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 26యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోలిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు,గడప గడపకు తిరుగుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్క ఓటరుకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, గత 10 సంవత్సరాల కాలంలో భువనగిరి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగింది,మూడవసారి ఎమ్మెల్యేగా గెలవబోతున్నారని భువనగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తారని అందుకే ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల వారు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కెఎల్అర్ కు ఘన స్వాగతం పలికిన మహేశ్వరం గ్రామస్థులు

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 26 : మహేశ్వరం లో కాంగ్రెస్ పార్టీ తరఫున భరిలో దిగిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం చేయడానికి వెళ్లిన సమయంలో గ్రామస్థులు ఆకుకూర పూల మాలతో ఘన స్వాగతం పలికారు.... గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలొ గెలిచి అమ్ముడుపోయి మంత్రి అయిన సబితా ఏం చేసింది రైతు బందు వచ్చిందా..? బంగారు తెలంగాణ వచ్చిందా అంటే రాలేదంటూ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సమాధానం ఇచ్చారు ...కెసిఆర్ ఇచ్చిన మాట తప్పాడు...కాంగ్రెస్ పార్టీకు ఎందుకు ఓటు వేయలంటే మీకు గతంలో ఇచ్చిన భూములను కెసిఆర్ లాక్కోడానికి చూస్తున్నాడు అలా కాకూడదు అంటే కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి ఆ భూములను మీ సొంతం చేస్తూ పక్కా రిజిస్ట్రేషన్ చేయిస్తాం అని తెలియజేశారు..



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

మునుగోడు, వార్త మిర్రర్ :భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెరుమాల్ల ప్రమోద్ కుమార్,బెల్లపు శివయ్య, పెరుమాల్ల రామలింగయ్య,ముచ్చపోతుల శ్రీకాంత్, పెరుమాల్ల ప్రణయ్ కుమార్,రెడ్డిమళ్ళ వెంకట్,కట్ట నర్సింహ,గోలి రాములు,గోలి భాను,బెల్లపు ప్రసాద్,గాలి జీవన్ అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
## అంబేద్కర్ కు జనసేన ఘన నివాళి

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి : నవంబర్ 26: భారత దేశానికి స్వాతంత్ర్యానంతరం విశిష్టత కలిగిన రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందించిన రోజును పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవం జగిత్యాల లో ఘనంగా జరిగింది. ఆదివారం స్థానిక తహసిల్ చౌరస్తాలోని జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా బెక్కం జనార్దన్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషితో దేశానికి ఒక విశిష్ట రాజ్యాంగం సమకూరిందన్నారు ఈ రాజ్యాంగంలోని అధికారణలు, చట్టాలను అనుసరించి ప్రజాపాలన కొనసాగుతుందన్నారు ప్రపంచంలోనే ఏ దేశంలో లేని విధంగా భారత రాజ్యాంగం రూపకల్పన జరిగిందని ఇంతటి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మహానియుడని జనార్దన్ కొనియాడారు ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అద్యక్షులు చింత సుధీర్ రూరల్ మండల అద్యక్షులు బొల్లి రాము సారంగాపూర్ మండల అద్యక్షులు తోకల శ్రీధర్ ఎడమల జైపాల్ రెడ్డి కంచర్ల నవీన్ తదితరులు ఉన్నారు



## కె ఎల్ అర్ కు మద్దతు గా సరూర్ నగర్ లో కాంగ్రెస్ ప్రచారం

వార్త మిర్రర్ నవంబర్ 26 : మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా సరూర్ నగర్ డివిజన్ విజయపురి కాలనీ మరియు వెంకటేశ్వర కాలనీ లలో గడపగడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బారి మేజరిటీ తో గెలిపించాలని కోరిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి



## బడంగ్పేట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కె ఎల్ అర్

వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడా, బడంగ్ పేట్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి గారికి మద్దతుగా రోడ్డు షో మరియు సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రెడ్డి గారు.



## ఆర్కే పురం డివిజన్ రోడ్ షోలో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ నవంబర్ 26 : జనాలను పిలిపించుకొని సమస్యలు తెలుసుకునే వాడు కాదు...... జనాల్లోకి వెళ్ళి సమస్యలు తెలుసుకునేవాడు అసలు సిసలైన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం లోని ఆర్కే పురం డివిజన్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రోడ్ షోను నిర్వహించిన లితెలంగాణ రాష్ట్ర విద్యశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భారీగా తరలివచ్చిన జనం.నాలుగున్నర సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశా మరింత అభివృద్ధిని ఆకాంక్షిస్తూ మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి అని విజ్ఞప్తి చేశారు.



## మేయర్ చిగురింత పారిజాత తొ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కెఎల్అర్ సతీమణి విజయలక్ష్మీ

మహేశ్వరం వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని జిల్లెల్ గూడా లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే ఎల్ ఆర్ కి మద్దతుగా కే ఎల్ ఆర్ గారి సతీమణి విజయలక్ష్మి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లను ఇంటింటికీ ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్కె ఎల్ ఆర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## గౌడ్ సాబ్....నీ ఓటు రాజగోపాల్ రెడ్డి కి వేయాలి
## ఎన్నికల ప్రచారంలో ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్బీగౌడ్ సాబ్ మీ ఓటు రాజగోపాల్ రెడ్డికి వేయాలంటూ యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు... ఈ సందర్భంగా వారు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హామీలను వివరించారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే మునుగోడు అభివృద్ధి జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొను రెడ్డి నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## చేవెళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్య గెలుపు ఖాయం మెజార్టీ కోసమే ఇంటింటి ప్రచారం: 11 వార్డు కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్

శంకరపల్లి: నవంబర్ 26: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే కాలే యాదయ్య మూడోసారి గెలుపు ఖాయమని శంకరపల్లి మున్సిపల్ 11 వార్డ్ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. సందర్భంగా మాట్లాడుతూ మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రజల ఆలోచించి ఓటు వేయా లని కోరారు. బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అన్నారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు దీటుగా చేవెళ్లను ఎమ్మెల్యే యాదయ్య మరింత అభివృద్ధి చేస్తారని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ మరియు శంకర్పల్లి మాజీ సర్పంచ్ బీసోళ్ళ శ్రీధర్ . దండు సంతోష్, వేణుగోపాల్ రెడ్డి . మల్లికార్జున్.కాశీనాథ్ . జయనందు . గొల్లలాగ్ మైముదు. ఎం రాము. బి మధు. బి రాకేష్. బి భరత్. మాల కిషోర్. టీసుమన్. బి విష్ణు. అంజత్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు



## అరవింద్ అన్న గెలుపు కోసం బిజెపి శ్రేణుల నిరంతరంగా ప్రచారం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల నవంబర్ 26176 బూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ అరవింద్అన్న గెలిస్తేనే కోరుట్ల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రచారం చేయడం జరిగింది.ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా బిజెపి మేనిఫెస్టో రూపొందించడం జరిగింది,బిజెపి గెలవడం వల్ల సకల జనుల సౌభాగ్య తెలంగాణ రాష్ట్రంగా రూపు దిద్దుకోవడం ఖాయం..అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలవబోతుందని తెలుసుకొనిఇన్నాళ్లు నాలుగు కోట్ల మందిని మోసం చేసి అధికారం అనుభవించినకెసిఆర్ కుటుంబం ఇప్పుడు మళ్లీ మోసపూరిత మాటలు చెబుతున్నారు,తెలంగాణ రాష్ట్రం మా నలుగురిది కాదు నాలుగు కోట్ల మందిని అని మళ్లీ మొదలెట్టారు..అవును నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చబోయే బిజెపి ప్రభుత్వమే ఏర్పడుతుందని తెలుపుతున్నాం..ఈ కార్యక్రమంలో బూత్ కమిటీఅధ్యక్షులు గిన్నెల అశోక్,బిజెపి నాయకులు జక్కుల ప్రవీణ్ కుమార్,ఖడ్గం వినయ్, ఎనిగందుల మహేష్కొమ్మలపల్లి రాజు,మచ్చ సౌజన్య నిరూప, శాంత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి కి మద్దతు తెలిపిన బేడ బుడగ జంగాలు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 26యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డికి బేడ బుడగ జంగాల సంఘాల నాయకులు మద్దతుతెలిపారు,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ బడుగు బలహీన వర్గాల వారికి మధ్యతరగతి కుటుంబాల వారికి చేరువయ్యాయని, మన ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేని గెలిపించాలని బేడ బుడగ జంగాల సంఘం,వారు నిర్ణయించారు,ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేని కుల సంఘం భవనం ఫంక్షన్ హాల్ కావాలని అడిగారు,గృహలక్ష్మి దళిత బంధు పథకాలు అందరికీ,వర్తింపజేయాలని కోరారు,ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మీరు కోరినవన్నీ తప్పకుండా నెరవేర్చుతానని హామీ ఇచ్చారు,ఎమ్మెల్యే సమక్షంలో గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పులిగిల్ల గ్రామానికి చెందిన సుమారు 10 పది మంది బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది,వారికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు బేడ బుడగ జంగాల అధ్యక్షులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## కుంభం గెలుపును ఎవరు ఆపలేరు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 26యాదాద్రి భువనగిరి జిల్లా అరూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గంగాపురం లో అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు,ప్రతి ఒక్క ఓటరునుచేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరడం జరిగింది,గత పది సంవత్సరాలుగా పేద ప్రజలకు ఇల్లు కట్టించని ప్రభుత్వాన్ని గద్దె దింపాలని చెప్పడం జరిగింది,ఇప్పటివరకు పూర్తి రుణమాఫీ చేయని ప్రభుత్వాన్ని సాగనంపాలని అన్నారు,దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని చెప్పి మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు, అనిల్ కుమార్ రెడ్డి గెలిచినా వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమం పథకాలను అమలు చేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మండల నాయకులు తుమ్మల శ్రీనివాస్ కొండల్ రెడ్డి మాజీ సర్పంచ్ చమ్మయ మాజీ ఎంపిటిసి చంద్రయ్య దామెర అంజయ్య చారి పలేపాక నరసింహ సిపిఐ నాయకులు బుర్ర మల్లేశం సాయికుమార్,నరసింహ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం మోడుసుగూడెం పదో వార్డులో గడపగడప ప్రచారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ యొక్క మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడిగారు ఈ కార్యక్రమంలో రఘు గౌడ్, యాదగిరి, అంతటి నరసింహ, యాదగిరి, శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు



## చిరుమర్తి గెలుపు కొరకు గుత్తా అమిత్ రెడ్డి పిలుపు

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ నియోజకవర్గం ఊరుమడ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మరియు ప్రస్తుత నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు ఉరుమడ్ల గ్రామ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చెయ్యడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపుతోనే నకిరేకల్ నియోజకవర్గం మరింత ప్రగతి సాధిస్తుందని గుత్తా అమిత్ రెడ్డి గారి పిలుపు మేరకు గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఉరుమడ్ల గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి తెలియపరుస్తూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఉరుమడ్ల గ్రామానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన నిధులతో గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకొని సీసీ రోడ్లు, డ్రైనేజీ, పిల్లాయిపల్లి కాలువ నుండి గ్రామానికి చెరువులు నింపడం, ఉరుమడ్ల గ్రామానికి లింకు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేదోడు వాదోడుగా ఉంటూ ఈ గ్రామ అభివృద్ధిలో ఎంతో కృషి చేశారని మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి గౌడ్ మలిదశ తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు మరియు గ్రామ పెద్దలు తెలియజేశారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం కల్పించిందని అన్నారు, గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యత ఇస్తూ పాలన చేయడం వలన రాష్ట్రం నేడు సుభిక్షంగా ఉన్నదని తెలిపారు. పేద ప్రజలకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా ఎంతో ఆర్థికంగా ఉపశమనం పొందుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు రైతు బంధు రైతు భీమా వంటి పథకాలతో సాగును పండగల మార్చారన్నారు. సీఎం కేసీఆర్ అన్ని సామాజిక వర్గ ప్రజల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటికి అందిస్తున్నారని తెలియజేశారు. ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3000 రూపాయలు ప్రతి నెల వారి ఖాతాలో జమ చేయబడతాయని తెలియజేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా కార్యక్రమాన్ని కూడా ఎన్నికల తర్వాత ప్రారంభిస్తామని తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీలు పబ్బం గడుపుకొని పోయేందుకు వచ్చారని అలాంటి వాళ్లను నమ్మి ఓటేస్తే నకిరేకల్ ప్రజల పరిస్థితి అదో గతే అవుతుందని అన్నారు మన మధ్యన ఉండే నాయకుడు చిరుమర్తి లింగయ్య అని అలాంటి వాళ్లకు మరోసారి గెలిపించండి మరింత అభివృద్ధి జరుగుతుందని అవకాశం ఇవ్వాలన్నారు ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ కు మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రజలు చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకే మా ఓటు వేస్తామని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్నపాల శ్రీను, గుత్తా యువసేన కార్యదర్శి ఉయ్యాల నరేష్, రూపాని భిక్షం, రూపని యాదయ్య, దుబ్బ గోపాల్, మందుగల కుమార్, బోయ స్వామి, మర్రి యాదయ్య, రొయ్య వెంకయ్య, పల్లపు రామకృష్ణ, పల్లపు లక్ష్మీనరసింహ, వెంకటేష్ , వసుకుల స్వామి, రూపని నరసింహ, నడింపల్లి గోపాలు, మర్రి అశోక్, పల్లపు శివశంకర్ నరసింహ, వెంకటేష్, మధు, మల్లేష్, గోపాల్ రమేష్ శ్రీను శ్రీశైలం ఎల్లయ్య యాదయ్య నరేష్ మహేష్, పాకాల బచ్చయ్య, అనంతుల శంకరయ్, యాదయ్య, గుత్తా యువసేన నాయకులు, టిఆర్ఎస్ యూత్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు తదిరులు పాల్గొన్నారు.





## సబితమ్మకు మద్దతు తెలిపిన మరాఠా కులస్తులు

### మరాఠాల దసరా దీపావళి సమ్మేళనంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు కార్తిక్ రెడ్డి

వార్త మిర్రర్ : జల్ పల్లి మున్సిపాలిటీ మరాఠా బవన్ లో జరిగిన,.. శ్రీ చత్రపతి శివాజీ మరాఠా సంస్కృతి ట్రస్టు మరియు తెలంగాణ మరాఠా మండల్ ఆధ్వర్యంలో దసరా దీపావళి మిలాప్ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.ఈ సందర్భంగా వేదిక పైన కార్తీక్ రెడ్డి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించడం జరిగినది.తధానంతరం మరాఠా కుల బాంధవులు కార్తీక్ రెడ్డిని మెమొంటోతో శాలువాతో ఘనంగా సన్మానించారు.... బిఆర్ఎస్ పార్టీకి మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి వారి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర కర్ణాటక అన్ని రాష్ట్రాల ప్రజలను కడుపులో పెట్టుకుని చూసుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని వారికి ఎల్లవేళలా అమ్మ సబితా ఇంద్రారెడ్డి అండగా ఉంటారని తెలిపారు. మరియు మీకు అండగా ఉన్న అమ్మ సబితా ఇంద్రారెడ్డిని మహేశ్వరము నియోజకవర్గము నుంచి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మా కుటుంబం మా తండ్రిగారు అమ్మ మేము అప్పటినుంచి మీకు అండగా ఉన్నాం ఇప్పుడు ఉన్నాం ఎప్పటికీ ఉంటాం అని తెలిపారు .



## గెలిచేది మనమే వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 26యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారము రోజున పోచంపల్లి పట్టణంలో గల్లీ గల్లీ తిరుగుతూ ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు,కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు,పేదల సంక్షేమం,అన్ని వర్గాల బాధ్యత తీసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని,మీకు సేవకుడిగా పనిచేసే ఒక్క అవకాశం కాంగ్రెస్ కు ఇవ్వాలని,కేసీఆర్ ఇంకా ఎన్ని రోజులు మాయ మాటలు చెప్తారని,మార్పు కావల్సిన అవసరం ఉందని,కాంగ్రెస్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అధికారం లేనప్పుడే ఎంతో సేవ చేశానని, ఒక్క అవకాశం ఇస్తే భువనగిరి ప్రజలకు మరింత సేవ చేస్తానని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్,సిపిఐ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్,ఎం ఎస్ యు ఐ మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించాలి

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు స్వాగతిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెద్ద అంబర్ పెట్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు గ్రామం ఎస్బిహెచ్ కాలనీలో నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్వాగతం పలుకుతున్నారని, కష్టపడి పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన చేస్తుందని, బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు, నిరుద్యోగులకు మోసపూరిత వాగ్దానాలు చేస్తూ కాలం వెల్లదీస్తుందన్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి, మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సాగరహారం ,మిలియన్ మార్చ్ ఉద్యమాలు చేపట్ట వద్దని కెసిఆర్ నాపై ఒత్తిడి తెచ్చారుుు ప్రొఫెసర్ కోదండరాం

౨ మిర్యాలగూడ ,నవంబర్:- 26 ( వార్త మిర్రర్) ఱఱఱఱఱ తెలంగాణ ఆత్మగౌరవం, సీఎం కేసీఆర్ అహంకారానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ఈసారి కెసిఆర్ ను ఓడించి ఫామ్ హౌస్ కి పరిమితం చేయాలని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన పది ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కర్తవ్యాలు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనములో పాల్గొని మాట్లాడినారు .ఈ సమావేశమునకు టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి అధ్యక్షత న జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు కేసీఆర్ కుటుంబ పాలనలో మగ్గిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకాలములో సాగరహారం మిలియన్ మార్చి లాంటి ఉద్యమాలను చేపట్టవద్దని నాపై ఒత్తిడి చేసినారు. కాలేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో 30 వేల కోట్లతో పూర్తయ్యే కాలేశ్వరం ప్రాజెక్టు వ్యాయాని ఒక ఒక్కోటి 50 లక్షల కు పెంచి రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల ఊబిలోకి నెట్టాడు, ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా పదేళ్లుగా నిరుద్యోగుల గొ సపుచ్చుకుంటున్న డు, పేపర్ లీకేజీ పై ఒక్క మాట కూడా మాట్లాడని మంత్రి కేటీఆర్ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత జాబు క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పడం సిగ్గుచేటు. నల్గొండ జిల్లాకు సంబంధించిన ఉదయ సముద్రం ప్రాజెక్టు శ్రీశైలం సొరంగ మార్గం ప్రాజెక్టుకు 1300 వేల కోట్లకు అయిపోయే ప్రాజెక్టును పెండింగ్లో పెట్టి నల్లగొండ జిల్లాకు అన్యాయం చేశారని ఆరోపించారు. ధరణి, రైతుబంధు 24 గంటల కరెంటు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రద్దు చేస్తుందని కెసిఆర్ అనడం సిగ్గుచేటు, అన్ని అబద్ధాలు చెప్తున్నాడు అందులో ఉన్న లోపాలను సవరించి కొత్త ప్రభుత్వము కొనసాగిస్తుంది ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించటానికి టీజేఎస్ పార్టీ కాంగ్రెస్కు మద్దతు తెలుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శనం నరసింహ, ఎం సంతోష్ రెడ్డి, ఎల్ మధు, సుంకిరెడ్డి నారాయణరెడ్డి ఎం గో నారెడ్డి, ధీరవత్ వీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కారు గుర్తుకు ఓటు వేసి పైళ్ళ శేఖర్ రెడ్డిని గెలిపిద్దాం

### కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 26యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లీ గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు గడప గడపకు తిరుగుతు భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు,గత పది సంవత్సరాల కాలంలో భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తారని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడలో సిపిఎం పార్టీ ఎన్నికల ప్రచార జోరు, ప్రజా సమస్యలపై పోరాడుతా ఋ-జూలకంటి రంగారెడ్డి

ఎమిర్యాలగూడ, నవంబర్ 26:- (వార్త మిర్రర్ ప్రతినిధి) ఋఋఋఋఋ- మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ఎన్.ఎస్.పి క్యాంప్, చర్చి రోడ్డు, కుండల బజార్, కూరగాయల మార్కెట్, రైతు బజార్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎక్కడికి వెళ్లినా ఘనంగా పూలమాలలతో స్వాగతం పలికారు. దానిలో భాగంగా రైతు బజారు కూరగాయల వ్యాపారస్తులు రైతులు మాట్లాడుతూ ఈ రైతు మార్కెట్ రంగన్న పెట్టిన భిక్షని సహాయం ఎన్నడూ మరిచిపోలేమని కుటుంబాలు అంత కూడా జీవన ఆధారం రైతుబజారుపై ఆధారపడి జీవిస్తున్నాయని మా కుటుంబానికి సంబంధించిన ఓట్లు అన్నీ కూడా మీకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. తర్వాత గణేష్ మార్కెట్లో గల కూరగాయల వ్యాపారస్తులు మాట్లాడుతూ మార్కెట్ తరలిపోకుండా మీరు చేసిన పోరాటం వల్లనే ఇక్కడ ఉన్నది మాకు ఆధారం కల్పించినందుకు గాను మా కూరగాయల వ్యాపారస్తుల ఓట్లు అన్ని కూడా వన్ సైడ్ గా మీకే వేసి గెలిపిస్తామని తెలియజేశారు అలాగే రిక్షా తొక్కి కార్మికులు పనిచేసే కూలీలు అందరు కూడా మీ వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డి.మల్లేష్ మాట్లాడుతూ ఈ ప్రజల చైతన్యం చూసి డబ్బులకు లొంగకుండా అనునిత్యం ప్రజల కోసం పోరాటం చేసే వ్యక్తి రంగన్ననే 30 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తాడని జోష్యం చెప్పాడు ప్రచారంలో సిపిఎం అభ్యర్థి రంగన్న మాట్లాడుతూ ఇప్పుడున్న కార్పొరేట్ రాజకీయాలను ఓడించి అవకాశవాద రాజకీయాలను అణగదొక్కి ప్రజాబలాన్ని నిరూపిస్తూ నేను నమ్మిన సిద్ధాంతాన్ని రాజకీయ విలువలను కాపాడుతానని ఎన్నికల్లో గెలిచి పేద ప్రజల, కార్మిక, కర్షకుల సేవకై పని చేస్తానన్నారు. కార్యక్రమంలో , రామ్మూర్తి, బిఎస్పి నాయకులు ఇంద్రపల్లి సైదులు, బైరం సైదులు, ప్రమోద్ లు పాల్గొన్నారు.



## బిజెపి లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ సల్ల నారాయణ గౌడ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26 రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన డా.భోగ శ్రావణి అనంతరం కిష్టంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ సల్ల నారాయణ గౌడ్ తో సహా 50 మంది యువకులు మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ లో చేరారు వారికి కండువా కప్పి భోగి శ్రావణి పార్టీలోకి ఆహ్వానించారు. .ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు ఆడెపు సురేష్,ఆవుల రాజశేఖర్,బీజేపీ మండల్ సెక్రెటరీ నల్లాల మల్లేష్,, బీజే వై యం సెక్రెటరీ విష్ణు శక్తి కేంద్రం అధ్యక్షులు సిరిపురం సురేష్, దానవేని అనిల్, ఆడెపు నరేందర్, భోగ హరికృష్ణ ఆడెపు నల్లాల మహేష్ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బంగారు గొలుసు దొంగతనం చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 2625-11-2023 సాయంత్రం 6 గంటల సమయంలో రాయికల్ అంగడి లో ఒక మహిళ మెడలో నుండి బంగారు గొలుసు ని దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గూండ్ల గంగాధర్ (36) అనే వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు.



## బీసీలను గెలిపించండి... తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. డాక్టర్ గాలి వినోద్ కుమార్ పిలుపు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26.. పార్టీలకతీతంగా తమ జనాభా కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేస్తున్న రెడ్డి వెలమలను ఓడించాలని,ఆ సీట్లలో పోటీ చేసే బీసీలను గెలిపించాలని ఓయూ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బీసీలను గెలిపించండి 2023 లోనే బీసీ ముఖ్యమంత్రిని సాధిద్దాం అనే నినాదంతో బీసీలంతా ఐక్యంగా పనిచేయాలని తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ పిలుపు ఇచ్చారు. ఆదివారం తార్నాక లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బర్రెలక్క కు ఉన్న సోయి బీసులకుంటే బీసీలు ఏనాడో ముఖ్యమంత్రి సాధించేవారని కనీసం ఈ ఎన్నికలోనైనా బీసీ అభ్యర్థులను పార్టీలకు అతీతంగా గెలిపించి బీసీ ముఖ్యమంత్రిని సాధించాలని ఆయన అన్ని బీసీ సంఘాలకు బీసీ విద్యార్థి మేధావులకు బిసి మహిళ కార్మిక కర్షక సంఘాలను కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కన్వీనర్ సీనియర్ తెలంగాణ హైకోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోను ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ముఖ్యమంత్రి కాకపోవడానికి బీసీల అనైక్యత కారణమని కనీసం ఈ ఎన్నికల్లోనైనా ఐక్యంగా బీసీలకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో షేర్ పల్లి నాగేశ్వరరావు, నంది కంటి సాయికుమార్, అర్జున్ యాదవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## బౌద్ధ నగర్ లో విస్తృతంగా పర్యటించిన కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26... బౌద్ధ నగర్ డివిజన్లో సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆద%శీ% సంతోష్ కుమార్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర అంబర్ నగర్, అశోక్ నగర్, సంజీవపురం, మీదుగా సాగింది. ఈ ఒక్క పాదయాత్రలో మాజీ కార్పొరేటర్ ఆదామ్ ఉమాదేవి తో పాటు, కార్యకర్తలు, ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,మహేష్, హరి, కిరణ్, చలం, బాబు, చందు, ప్రేమ్, రజిత, భారతమ్మ, పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బి.ఆర్.ఎస్ నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం లో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు అలాగే బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఈ కార్యక్రమం అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ స్కీం లను ప్రతి లబ్ధిదారునికి అందిస్తాం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కాంగ్రెస్ గెలిపించి బహుమానంగా ఇద్దాం అభివృద్ధి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్న సందర్భంగా రోజుకో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు ఎన్నికల్లో కేసీఆర్ అవినీతి తెలంగాణ అభివృద్ధి కి జరుగుతున్న ఎన్నికలు నవంబర్ 30 జరిగే ఎన్నికల్లో చేయ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మనవి. మీ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది, ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాట%శీ% వెంకటేశ్వర్లు, గుడిపాటి లక్ష్మీ నరసింహ,పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్ కోనేటి కృష్ణ ,రేముడాల లింగస్వామి, ఎద్దులపురి కృష్ణ, ఎరుపుల పరమేష్, కొసన%శీ% అశోక్, పాల శివ, జిట్ట బిక్షం, జీట్ట చిన్న స్వామి , సల్ల రాజు , కళ్లెం నరసింహ, ఎస్ కే ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, జిట్ట చంద్రకాంత్ ,కుక్కల మోహన్, జంపాల వెంకన్న, బట్టు ఐలేష్,కమల్, జిట్ట సైదులు, బోడ విజయ్, బోడ అశోక్,పార్టీలో చేరిన వారిలో మారగోని రమేష్, చేగురి మహేష్ చేగురి శంకరయ్య, జంగిల్ నరేష్, మిరియాల సంతోష్, తదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ కు రజక సంఘం సంపూర్ణ మద్దతు

కాప్రా వార్త మిర్రర్ నవంబర్26:కుషాయిగూడ దోభి ఘాట్ లో రజక సేవా సంఘం సభ్యులతో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిలిచి,భారీ మెజార్టీతో గెలిపిస్తామని తీర్మానం చేశారు.ఈ సందర్భంగా గతంలో హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసిన బొంతు రామ్మోహన్ హైదరాబాద్ పరిధిలోనే మొదటిగా కుషాయిగూడ దోభి ఘాట్ ను ఆధునీకరించి,ప్రత్యేక యంత్రాలు,షేడ్ నిర్మాణానికి,నూతన రోడ్ల నిర్మాణానికి కృషి చేశారని,దాదాపు కోటి రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశారని తెలిపారు.అలాగే బిసి కార్పొరేషన్ తరపున మాజీ చైర్మన్ తాడురీ శ్రీనివాస్ నూతన వాషర్,డ్రయ్యర్ యంత్రాలను మంజూరు చేయించారని గుర్తు చేసుకున్నారు.ప్రస్తుత కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో దోభి ఘాట్ లో స్థలం ఉన్నందున మోడ్రన్ ఫంక్షన్ హాల్ ను నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వెంకటేష్,వెంకటరమణ,రాజు,శ్రీనివాస్,ప్రభాకర్,బీఆర్ఎస్ నాయకులు సోమశేఖర్ రెడ్డి,ధన్ పాల్ రెడ్డి,బాల్ రెడ్డి,కనక రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## నిరుపేదలను గుర్తించి సంపతి సుధాకర్ రెడ్డి ఆర్థిక సాయం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల లోని శేరి గూడెం గ్రామానికి చెందిన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి నిరుపేదలను గుర్తించి మానవత్వం చాటుకుని శేరిగూడ గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం మరణించిన ఏనాల నరసింహ కుటుంబానికి 10.000 వేలు అలాగే ఎలిమినేటి రాజిరెడ్డి తండ్రి ఎలిమినేటి పెంటారెడ్డి కొంతకాలంగా అనారోగ్యంగా ఉండడంతో వారి కుటుంబానికి 10.000 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది...ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఆపద వచ్చిన ఎల్లవేళలా మీ అందరికీ తోడుంటానని హామీ ఇచ్చారు...ఆర్థిక సహాయం తీసుకున్న కుటుంబాలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సామ పవన్ రెడ్డి, బద్దం వెంకట రెడ్డి, కాసుల యాదగిరి, రాజిరెడ్డి, చంటి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# గెలిచిన ఏడాదిలోగా ముత్యం పేట్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తా

### కుటుంబ పాలనకు స్వస్తి పలుకుదాం

### మూడు నెలల్లో గల్ఫ్ గోస తీరుస్తా మైనారిటీ విలేఖరులతో సమావేశంలో చిన్నమనేని శ్రీనివాసరావు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 26కోరుట్ల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్ రావుకుటుంబ పాలనకు స్వస్తి పలుకుదాం అని కోరుట్ల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్ రావు పిలుపు నిచ్చారు... కోరుట్ల పట్టణంలో శు క్రవారం రోజున ఒక సమావేశంలో మైనార్టీ వెల్ఫేర్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఉర్దు విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశలో మాట్లాడుతూ ఎన్నికల్లో చాలా మంది నేతలు నోటికి తోచిన వరాలు ఇచ్చేస్తారు. చేతికి ఎముక లేకుండా రక రకాల హామీలు దానం చేసేస్తారు. తీరా అధికారంలోకి వచ్చాక వాటి అమలు గురించి అడిగితే నోరు మెదపరు సరికదా హామీలను అటకెక్కించేస్తారు.ఇవన్నీ రాజకీయ పార్టీల అభ్యర్థులు చేస్తారు. అని తెలిపారు. కానీ కోరుట్ల స్వతంత్ర అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాసరావు మాత్రం తన మేనిఫెస్టోలో ఇచ్చిన రెండు కీలక హామీలను అమలు చేయలేకపోతే పదవికి రాజీనామా చేస్తానని వంద రూపాయల బాండ్ పేపర్ పై సంతకం చేసి మరీ ప్రజలకు ఇచ్చారు. ఎన్నికల చరిత్రలోనే ఇంత నిజాయితీగా ఇంత ధైర్యంగా తన హామీలకు కట్టుబడి ఉంటానని చెప్పని అభ్యర్థిని ఇంతవరకుప్రజలు చూడలేదంటున్నారు కోరుట్ల మేథావులు. సింహం గుర్తుపై ఎన్నికల బరిలో దిగిన చెన్నమనేని శ్రీనివాసరావు తాను ఎన్నికల్లో గెలిచిన ఏడాది లోపే ముత్యంపేటలో మూసివేసిన సుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని భరోసా ఇచ్చారు. అదే విధంగా గల్ఫ్ వారి కుటుంబాలు పడుతున్న గోసను మూడు నెలల్లోనూ సరిచేస్తానన్నారు. కార్మికులు ఈ రెండు హామీలను తాను అమలు చేయలేకపోతే ఏడాది తర్వాత కచ్చితంగా తన పదవికి రాజీనామా చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఆ మేరకు బాండ్ పేపర్ పై సంతకంపెట్టి ప్రజలకు అందించారు.కుటుంబ పాలనకు చరమగీతం పాడి పని చేసే నాయకున్ని ఎన్నుకుందామని గల్ఫ్ కార్మికులు రైతుల సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గల్ఫ్ కార్మికులు రైతుల ప్రోద్బలంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కావున తనకు ఒక అవకాశం ఇచ్చి సేవ చేసే భాగ్యం కలిగించాలని కోరారు. శు క్రవారం రోజున ఒక సమావేశంలో లో ప్రసంగిస్తూ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ సంక్షేమ సంఘం నాయకులు చెరుకు రైతులతో కలసి సమావేశం అయ్యానని తాను ఒక బీడీ కార్మికుల బిడ్డనని తన తల్లి కష్టాలు చూడలేక తాను మొదటిసారిగా మాత మెస్ ప్రారంభించామని ముస్లిం సోదరులతో కలిసి అన్ని పండగలు జరుపుకున్నానని కొనియాడారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ ప్రజల కోసం 46 వాగ్దానాలతో కూడిన ప్రజామానిఫెస్టోను అందించానని . ఈ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తమను ఎమ్మెల్యే గెలిపిస్తే మూడు నెలల్లోపు గల్ఫ్ (దుబాయ్, మస్కట్) కార్మికుల కోసం గల్ఫ్ బోర్డ్ సాధనకు కృషి చేసి 2014 నుండి గల్ఫ్ లో చనిపోయిన కుటుంబాలకు 5 లక్షల రూపాయల పరిహారంతో పాటు అప్పులను కోల్పోయిన గల్ఫ్ కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు గల్ఫ్ నుండి తిరిగి వచ్చిన కార్మికులకు స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకు రుణాలు కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి గొర్రెలు మేకలు ఫారాలు పట్టు పరిశ్రమలు చిన్న తరహా పరిశ్రమలకు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు నేషనల్ అకాడమీ ఆఫ్ కాన్స్ట్రక్షన్ (ఎన్ఎసిని ఏర్పాటు చేసి గల్ఫ్ కు వెళ్లే వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలకు ఏర్పాటు చేస్తామన్నారు.. నియోజకవర్గ కేంద్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్యాసంస్థ స్థాపనకు కృషి చేస్తామన్నారు అలాగే మల్లాపూర్ లో కో-ఆపరేటివ్ సొసైటీ స్థాపించి కరీంనగర్ డైరీ ముల్కనూర్ డైరీ లాగా మల్లాపూర్ ఫార్మర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా డైరీ ఫార్మ్ ఏర్పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో విత్తనాల తయారీ కేంద్ర స్థాపనకు కృషి చేస్తామన్నారు కోరుట్ల మెట్పల్లి ప్రాంతాల్లో ఉన్న గణేష్ విగ్రహ తయారీ కేంద్రాన్ని రాష్ట్రస్థాయి పరిశ్రమగా ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.. నియోజకవర్గం లోని ప్రతి మండలానికి ఫుడ్ ప్రాసెసింగ్




యూనిట్ ఏర్పాటు చేయడం తోపాటు పౌల్ట్రీ ఫారాలు దేశీ కోళ్ల పెంపకంపై ప్రోత్సాహం కల్పిస్తామన్నారు..16 జనరల్ ఏనియోజకవర్గం లోని నిరుద్యోగ యువత కోసం ఉపాధి కల్పన దిశగా ఉచిత డ్రైవింగ్ శిక్షణ అనంతరం డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ చేస్తామన్నారు. మల్లాపూర్ మండలంలోని సోమన్న గుట్ట ఆలయం వాల్గొండ లోని పురాతనమైన రామలింగేశ్వర స్వామి ఆలయం కొత్త దామోదర్ పల్లి నిర్మిస్తున్న శ్రీ చక్ర ఆలయాలను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు ఖాదీ బోర్డు చైర్మన్ గా స్థానిక పద్మశాలిలను నియమించేందుకు కృషి చేస్తానన్నారు వాణిజ్య పంటలను అభివృద్ధి చేసి నియోజకవర్గంలో రైతుల చేత కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపడతామన్నారు.. ఎమ్మెల్యే పదవి ద్వారా తమకు వచ్చి జీతం లో ఒక రూపాయి మాత్రమే తీసుకుని మిగిలిన పెద్దాపూర్ గురుకులాన్ని జాతీయస్థాయి అభివృద్ధి కి చేయడానికి విరాళంగా అందజేస్తున్నారు కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచితంగా హిందూ దహన సంస్కారాలు నిర్వహించేలా కృషి చేస్తానని ముస్లింలకు ప్రత్యేక ఖబ్రస్తాన్ కోసం పది ఎకరాల చొప్పున ప్రభుత్వం కేటాయిస్తామన్నారు నియోజకవర్గ లోని గోదావరి నది ప్రహక గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా లక్ష కొబ్బరి మొక్కలను నాటేందుకు రైతులకు పంపిణీ చేస్తామన్నారు మేజర్ గ్రామపంచాయతీలకు చెన్నమనేని ట్రస్టు ద్వారా ఉచిత అంబులెన్స్ ఫ్రీజర్ బాక్స్? ఏర్పాటు చేస్తామన్నారు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాల్లో యువత కోసం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తామని అలాగే యువజన సంఘాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేపిస్తామన్నారు వరి రైతులకు తాలు తేమ తరుగు పేరుతో 8 కిలోల దోపిడిని అరికట్టానని క్వింటాల్ కు క్వింటల్మాత్రమే తూకం వేసేలా చర్యలు చేపడతామన్నారు. కోరుట్ల మెట్పల్లి పట్టణాలతో పాటు ప్రతి గ్రామాల్లో కల్లాల కోసం రైతు సంఘాలకు మూడెకరాలు చొప్పున ప్రభుత్వ భూమి కేటాయిస్తామన్నారు.. అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కొత్త రేషన్ పంపిణీ చేపిస్తామన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 50 శాతంఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు.. నియోజకవర్గం లో 24 గంటలు సేవల కోసం అందించడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తానన్నారు ఎస్ ఆర్ ఎస్ సి కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందించడానికి కృషి చేస్తామన్నారు.. మెట్పల్లి కోరుట్ల పట్టణాల్లో పురాతనమైన బస్టాండ్ ను పునరుద్దిస్తారని అన్నారు దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు గంగుల భూమయ్య కొమిరెడ్డి రాములు వర్ధినేని వెంకటేశ్వరరావు ల కాంస్య విగ్రహాలను కోరుట్ల మెట్ పల్లి పట్టణాల్లో ఏర్పాటు చేస్తామన్నారు చెరుకు మామిడి వరి పసుపు మిర్చి తదితర పంటలను ప్రాసెసింగ్ చేసి చాలా రకాల ఉత్పత్తులను సృష్టించవచ్చునని రైతులే ప్యాకింగ్ చేసి మార్కెట్లో విక్రయించడం వల్ల నాలుగు రెట్ల ఆదాయం పొందవచ్చునని మన దగ్గర వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని ప్రతి ఏటా దాదాపు రూపాయలు వెయ్యికోట్ల సంపాదను సృష్టించవచ్చని ఇది కేవలం సొసైటీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. సొసైటీలను ఏర్పాటు చేయడం రైతులను రారాజుగా చేయడమే తమ కల అని అందుకే ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు తమకు ఒకసారి ఎమ్మెల్యే అవకాశం ఇవ్వాలని సింహం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి కోరుట్ల, మెట్పల్లి తలరాతను మార్చుకుందామన్నారు..



## వ్యవసాయ రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించాం బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి , నల్లమోతు భాస్కరరావు

మిర్యాలగూడ, నవంబర్:- 26 ( వార్త మిర్రర్)ఃఃః- వ్యవసాయ రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించి, రాష్ట్రంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండిస్తున్న ప్రాంతం మిర్యాలగూడ ప్రాంతమని అని మిర్యాలగూడ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ మండలంలోని హర్యా తండా , చింతపల్లి, ఎఫ్సీఐ తండ, దుబ్బ తండ, బోటియా నాయక్ తండ, బాలు తండా, మహేశ్వరపురం ,వెంకటాద్రిపాలెం, దుర్గా నగర్, కేశవ్ నగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పలు గ్రామాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి గ్రామంలోకి స్వాగతించారు. మహిళలు కోలాటం బృందాలతో, కళాకారుల ఆటపాటలతో ఎన్నికల ప్రచార జోరును పెంచింది. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత బి ఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మారుమూల పల్లెలు, గిరిజన తండాలు కలకల లాడుతున్నాయని అన్నారు. అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, బీటీ రోడ్లు, మురుగు కాలువ నిర్మాణాలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం బి ఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతుబంధు, రైతు బీమా, పంట రుణాలు, పంట రుణమాఫీ, అందించి రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. వచ్చే టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు 16 వేల రూపాయలు ఇచ్చేందుకు సంకల్పించామని అన్నారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,ఆసరా పింఛన్లు, కెసిఆర్ కిట్లు, సిఎంఆర్ఎఫ్, కంటి వెలుగు అనేక ప్రజా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని అన్నారు. ఈ సంక్షేమ పథకాల కొనసాగింపుకై మరోసారి బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతి రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతు రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు, ఎంపీటీసీలు, సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

మిర్యాలగూడ, నవంబర్ :- 26 ( వార్త మిర్రర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ నాయక్, సామాజికవేత్త జాడి రాజులు అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకొని మిర్యాలగూడలోని అంబేద్కర్ విగ్రహం ముందు రాజ్యాంగ పీఠిక ప్రతులపై ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులను అందరికీ సమానంగా పంపిణీ జరిగేలా పాలకులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగం అపహస్యం పాలు అయ్యేలా ఎన్నికల్లో మద్యం, డబ్బులు ఏరులై పారడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రాలు, సమానత్వం అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలదండ చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదుగుల శ్రీనివాస్ సామాజికవేత్త జ్వాల వెంకటేశ్వర్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి జిల్లా ఉపాధ్యక్షులు జోసెఫ్ యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగోండి మురళి యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు తిరుపతి నాయక్, రావిరాల అంజయ్య, ప్రజాసైన్స్ వేదిక జిల్లా నాయకులు సుదర్శన్, లక్ష్మణ్ తదితరులున్నారు.




## వృత్తిదారుల హక్కుల కోసం పోరాడే రంగారెడ్డిని గెలిపించు కోవాలి చేతి వృత్తిదారులు సంఘం

మిర్యాలగూడ, నవంబర్ 26:-( వార్త మిర్రర్)ఃఃఃఃఃః-మిర్యాలగూడ నియోజకవర్గం చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో చేతి వృత్తిదారుల ఆత్మీయ సమ్మేళనం యాద్గార్ పల్లి లోని ఎస్ఆర్డి ఫంక్షన్ హాల్లో కల్లు గీత కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చౌగాని సీతారాములు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యంవి. రమణ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడుగు వెంకట్, గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం గౌరవ సలహాదారులు నారి ఐలయ్య, మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు గోపగాని వెంకన్న నాయి బ్రాహ్మణ, వడ్డెర, కుమ్మరి, విశ్వకర్మ వృత్తిదారులు సంఘాల నాయకులు హాజరయ్యారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కులవృత్తి దారులు పాల్గొన్న ఈ సమ్మేళనంలో వృత్తిదారుల హక్కుల కోసం నిరంతరం పోరాడే జూలకంటి రంగన్నకు ఓటేసి గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ యంవి.రమణ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు కొన్ని సంక్షేమ పథకాలు పెట్టి వృత్తిదారులను మభ్యపెట్టడం తప్ప ఉపాధి కోసం, అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ధనవంతులు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని వారు చేసే ఉత్పత్తులకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు తప్ప పేదవాళ్ల జీవితాలలో మార్పు ఏమి చేయలేదన్నారు. ప్రైవేటీకరణకు, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సిపిఎం మరియు వామపక్షాలు నికరంగా పోరాడుతున్నాయి. గతంలో వృత్తిదారుల పక్షాన అసెంబ్లీ లో మాట్లాడడంతో పాటు బయట జరిగే ఆందోళన, పోరాటాలలో జూలకంటి రంగారెడ్డి ముందున్నాడని అన్నారు. ఇప్పుడు పాలక పార్టీలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని వృత్తిదారుల తరపున అసెంబ్లీలో అడగాలంటే వారికి ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. రంగారెడ్డి మాట్లాడుతూ వృత్తిదారుల తరఫున అసెంబ్లీలో తన గళం వినిపిస్తానని అన్నారు. నియోజకవర్గ సమస్యలు ప్రతిదీ తనకు తెలుసునని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వృత్తిదారులు తమ వృత్తి పరికరాలతో వారికి సన్మానం చేశారు.




## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం దేశంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్

కొండ మల్లేపల్లి నవంబర్ 26 వార్త మిర్రర్ :ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్లగొండ శాఖ దేవరకొండ నియోజక వర్గం ఆధ్వర్యంలో గురువారం రాజ్యా%శీ%గ దినోత్సవాన్ని కొండమల్లేపల్లి చౌరస్తాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్,దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు గోపాల్, మల్లేపల్లి స్థానిక చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏకులా సురేష్, చిట్యాల గోపాల్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ఆమోదించబడిందన్నారు. భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగం ప్రకారం ప్రజలకు సేవలు చేయాలన్నారు, అన్ని వర్గాల ప్రజలకు హక్కులను రాజ్యాంగం ప్రకారం అందించాలని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నియోజక వర్గం ఉపాధ్యక్షుడు యేకుల అంబేద్కర్, జిల్లా కోశాధికారి అంబికా శ్రీను, సభ్యులు చలిసిమల పర్వతాలు, పెరుమాళ్ళ హరి, రామవత్ సేవా నాయక్, హరినారాయణా, మనికంట,లోకేష్, అధిరాల రాము, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎల్బీనగర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గెలుపు కోసం హుడా పార్కులో ప్రచారం నిర్వహించిన ముద్దగౌని సతీష్ గౌడ్

ఎల్బీనగర్ 26 నవంబర్ ఎల్బీనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో మూడోసారి విజయం సాధించి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని బిఆర్ఎఫ్ సీనియర్ నాయకుడు శ్రీ మల్లికార్జున భక్త సమాజం చైర్మన్ ముద్రగౌని సతీష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని రైతు బజార్, హుడా పార్కులో శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో శివ గురు స్వామి ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ స్వామి రైతు బజార్, కూడా పార్క్ లో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ వనస్థలిపురం, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని సుధీర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీ కి వలసలు

నడిగూడెం, నవంబర్,26 వార్త మిర్రర్ స్థానిక మండలంలోని శ్రీరంగాపురం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారు గురవయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో జాయిన్ అయిన వారు లంజపల్లి సైదులు, రెడ్డిపల్లి నాగయ్య, లంజపల్లి కోటయ్య,పెదమర్తి శ్రీకాంత్,రాంబాబు,లంజపల్లి సైదమ్మ,గోపాల్,దాస్,పుల్లమ్మ,చింత మరియమ్మ, నూకపొంగు నాగరాణి, లంజపల్లి బుచ్చమ్మ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,సర్పంచ్ నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాటి పండ్ల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వీరబాబు,కృష్ణయ్య,శ్రీనివాసు,పుల్ల య్య, గురుస్వామి,అపసాబు బండారి వెంకటేశ్వర్లు, సందీప్, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు



## న్యాయశ్రీ అవార్డు అందుకున్న శంకర్‌పల్లి మహిళ న్యాయవాది గడ్డం నీలిమనాగరాజు

శంకర్‌పల్లి: నవంబర్ 26: ( వార్త మిర్రర న్యూస్): న్యాయ సేవలకు గుర్తింపుగా రవీంద్ర భారతిలో 73వ జాతీయ న్యాయ దినోత్సవంసందర్భంగా ఆదివారం మెగా సిటీ, నవ కళా వేదిక, మదర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులకు రవీంద్రభారతికళావేదికలో ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి సూరిపల్లి నంద చే“న్యాయ శ్రీ అవార్డ్స్- 2023 అందజేశారు. అందులో భాగంగ సంగారెడ్డి జిల్లా కోర్టులో శంకర్‌పల్లి పట్టణానికి చెందిన గడ్డం నీలిమ నాగరాజు న్యాయవాదిగ సేవానందిస్తున్న సందర్భంగాజస్టిస్ ఎస్.నందా చేతులమీదుగా న్యాయ “న్యాయ శ్రీ -2023” అవార్డు అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది నీలిమ నాగరాజు మాట్లాడుతూ న్యాయ సహాయం కోసం ఎవరికైనా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అవార్డు అందుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని, మెగా సిటీ నవకల వేదికకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుమడు భీమ్ రావు యశ్వంత్ అంబేద్కర్, రాపోలు భాస్కరరావు పాల్గొన్నారు.




## కిష్టంపేటలో గడపగడపకు ప్రచారం చేసిన పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి డా.వి సత్యనారాయణమూర్తి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి డా వి సత్యనారాయణ గడపగడపకు తిరిగి తమ పార్టీ గుర్తు అయిన పిల్లనగ్రోవి కే ఓటేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పార్టీ మాకే ఓటు వేయమని ప్రజలను ఒత్తిడి చేయదు. దొంగ చాటుగా డబ్బు మద్యం బిరియాని పాకెట్లను పంచదు. అనవసరమైన ఆచరణ సాధ్యం కానీ కల్లి బొల్లి వాగ్దానాలు చేయదు. ప్రచారం పేరుతో జన సమీకరణ కోసం వ్యర్థ ప్రయత్నాలు చేయదు. గోడలపై రాతలు పోస్టర్లు కట్టి ప్రకృతి అందాలను పర్యావరణాన్ని నాశనం చేయదు. మంచి ప్రజా ప్రతినిధి ఒకరు మీ బాగు కోరే వారు ఉన్నారు సుమా అని గుర్తు చేయడమే ఈ పిరమిడ్ పార్ట్ ఆఫ్ ఇండియా యొక్క ప్రధాన పంత. పిరమిడ్ పార్టీ తరఫున ప్రచారం చేసే మహానుభావులందరూ కూడా ఆత్మజ్ఞాన పరాయినులే. ధ్యానం చేయండి మనశ్శాంతితో ఉండండి. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస. శాకాహారులుగా మారండి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండండి. ధర్మ వర్తులైన, మంచివారైనా ఆత్మ జ్ఞానులను ఎన్నుకోండి. ధర్మో రక్షతి రక్షిత అని గడపగడపకు తిరిగి ప్రచారం చేశారుఈ కార్యక్రమంలో ఎలిగేటి గంగాధర్ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి లాలూ నాయక్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది

దేవరకొండ నవంబర్ 26 వార్తా మిర్రర్ :దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య మరియు బూత్ అధ్యక్షులు చిత్రం ఉదయ్ అధ్యక్షతన దేవరకొండ పట్టణంలోని 2 వ వార్డు ఎస్సీ కాలనీలో 500 మంది భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కేతావత్ లాలునాయక్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారువారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వీరంతా ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఎదగడాన్ని మరియు భారతదేశ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిన విధానాలను చూసి భారతీయ జనతా పార్టీలో చేరినట్లు తెలిపారు.సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలూ నాయక్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణం లోని ప్రజలు తండోపతండాలుగా భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని వీరంతా జనతా పార్టీ గెలుపు కోసం పనిచేస్తారని అన్నారు రేపు దేవరకొండ గడ్డమీద బిజెపి పార్టీనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు అసెంబ్లీ కన్వీనర్ ఏటికృష్ణ వస్కుల సుధాకర్ నేతల వెంకటేష్ సొనగంటి రవి రెడ్డి శంకర్ చండీశ్వర్ పులగొని గణేష్ జింకల రవి తదితరులు పాల్గొన్నారు...



## బీసీలకు పెద్దపీట వేసిన బీజేపీని గెలిపిద్దాం... బీసీల రాజ్యం తెచ్చుకుందాం - దాసు సురేష్,అధ్యక్షులు - బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి. బీసీ లకు పెద్దపీట వేస్తూ బీసీని ముఖ్యమంత్రి చేస్తామన్న బీజేపీని గెలిపిద్దామని, బీసీరాజ్యం తెచ్చు కుందామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ కరీంనగర్ లోని బీసీ రాజ్యాధికార సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కరీం నగర్ ముఖ్య నాయకుల సమావేశంలో పిలుపునిచ్చారు . జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్నటువంటి పార్టీ, ఒక బీసీ ప్రధానిగా ఉన్నటువంటి పార్టీ తెలంగాణకు బీసీని సీఎం చేస్తామని ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు.బీసీ సీఎం చేస్తారన్న బిజెపికే బీసీలంతా మద్దతుగా నిలవాలని దాసు సురేష్ కోరారు. బీసీల చిరకాల ఆకాంక్ష అయిన బీసీ సీఎం కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నామనీ , మోడీ ఒక బీసీ ప్రధానిగా ఉండడం, తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రిని బీజేపీ ప్రకటించడం చారిత్రాత్మక శుభపరిణామమన్నారు . బీసీ ముఖ్యమంత్రి సాధన కోసం బీసీ లంతా బిజెపితో పాటు నిలవాల్సినటువంటి ఆవశ్యకత నేడు ఏర్పడిందని దాసు సురేష్ తెలిపారు .కరీంనగర్లో సమస్యలు గత పది ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని దాసు సురేష్ విమర్శించారు. చేనేతల ఆత్మహత్యలను ప్రభుత్వం నివారించలేక పోయిందని ధ్వజమెత్తారు. కరీంనగర్ను డల్లాస్ సిటీగా చేస్తానన్న కేసీఆర్ హామీ పేద ప్రజల జేబులను ఖల్లాస్ చేసిందని తెలిపారు..కేసీఆర్ హయాంలో కరీంనగర్ లోని సహజ వనరులు దోపిడీకి గురయ్యాయని ఆరోపించారు..బీసీలు 30వ తారీకు జరగబోయే ఎన్నికలలో బీసీలంతా కమలం గుర్తుకు ఓటేసి బీసీని సీఎం చేస్తామన్న బీజేపీ వెంట నిలవాలని పిలుపునిస్తున్నామన్నారు . మీడియా సమావేశంలో రాష్ట్ర మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్, కరీంనగర్ జిల్లా కార్యనిర్వక అధ్యక్షులు రాచకొండ విఠలేశ్వర్, కార్యదర్శి రజనీకాంత్, సామనపల్లి లక్ష్మి, శంకరాచారి, కారపర్తి రమేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, కార్యదర్శి మిర్యాల శ్రీలత, రాష్ట్ర కమిటీ సభ్యులు బలరాం, రాష్ట్ర యువజన కన్వీనర్ మడత కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు కన్నుమూత



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26 రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ముంజ ధర్మపురి అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం రోజు కన్నుమూశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రాయికల్ మండల జర్నలిస్టులు శ్రద్ధాంజలి ఘటించారు.అశ్రునయనాల మధ్య వారి అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టుగా మరియు ప్రైవేటు పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపిన ముంజ ధర్మపురి మరణం అందరిని బాధకు గురిచేసింది.



## కారు సారు సర్కారు.. ఇంటింటి ప్రచారం

వార్త మిర్రర్ మోత్కూరు నవంబర్ 26మోత్కూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్ గెలుపే లక్ష్యంగా 21వ బూత్ పనకబండ గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ ఆద్వర్యంలో విశ్రుత ప్రచారంలి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ బిఅర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు ఏవిధంగా చేరుతున్నవి అని తెలుసుకొని లి డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుకు ఓటు ఎలా వేయాలి అని అవగాహన కల్పిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ లిఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి సర్పంచ్ బత్తిని తిరుమలేష్ సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు యూత్ మండల ప్రధాన కార్యదర్శి బోటిక ధనుంజయ్ గ్రామ శాఖ సోషల్ మీడియా కోఆర్డినేటర్ %ఽ% బి ఆర్ఎస్వి మండల కార్యదర్శి పొన్నెబోయిన మచ్చగిరి పొన్నెబోయిన నర్సయ్య బత్తిని సుదర్శన్ బత్తిని మహేష్ లోతుకుంట నాగార్జున వల్లందాస్ సత్తయ్య బత్తిని ప్రభాకర్ ఎండి దస్తగిరి లోతుకుంట మచ్చగిరి బత్తిని అంజయ్య లోతుకుంట శంకరయ్య వడ్డేపల్లి యాదగిరి బత్తిని మల్లేష్ లోతుకుంట అనిల్ గురజాల నాగేష్ లోతుకుంట అజయ్ లోతుకుంట నరేందర్ పొన్నెబోయిన నగేష్ కలివేరా రామ నరసయ్య లోతుకుంట లచ్చయ్య నల్లబోగుల సురేష్ లోతుకుంట యాదగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## తుంగతుర్తి లో డా” గాదరి కిషోర్ కుమార్ “హైట్రిక్” విజయానికి మిత్రుల కృషి

తుంగతుర్తి ప్రజలకు గాదరి కిషోర్ కుమార్ అండ ఎంతో అవసరం మిత్రుల ప్రకటన.!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఇంటింటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న నాయకుడు డా”గాదరి కిషోర్ కుమార్ ని తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు అత్యంత మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తెలిపారు అబద్ధపు ప్రచారాలతో 6 గ్యారంటీలతో వచ్చే మోసపు నాయకులని నమ్మొద్దని తెలిపారు తుంగతుర్తి లో మరో సారి డా” గాదరి కిషోర్ కుమార్ కు అవకాశం ఇచ్చి మీ నియోజకవర్గాన్ని మరింత అద్భుతంగా అభివృద్ధి చేర్చుకోవాల్సిన అవసరం మీకు ఉందని తెలిపారు డా”గాదరి కిషోర్ కుమార్ మిత్రులు స్నేహ యూత్ సభ్యులు ఎండి అజార్ భాయ్ మారగోని డా”వెంకటేష్ పాక సతీష్ కొండూరి భాస్కర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పేరా శేఖర్ పెద్దగొని వెంకటేష్ అంతటి జంగయ్య మందుగుల శీను తదితరులు తెలిపారు



## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

### ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అనాజ్ పూర్, సంఘీనగర్, ఉమర్ ఖాన్ గూడ, కోహెడ గ్రామాల్లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ స%శీ%దర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ%శీ% లో వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరించామని అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దండెం రామిరెడ్డి, సీనియర్ నాయకులు బాల్ దేవ రెడ్డి, కౌన్సిలర్ సిద్దాల జ్యోతి జంగయ్య, బుడ్డ బాబు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రధాని తెలంగాణ పర్యటనకు స్వాగతం పలికిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నేబోయిన రాము యాదవ్

అంబర్ పేట నవంబర్ 26 ( వార్త మిర్రర్ న్యూస్)తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా తెలంగాణ పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలతో పాటు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నేబోయిన రాము యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త దేశ ప్రధాని కలవడం అంటే ఒక భారతీయ జనతా పార్టీలో మాత్రమే సాధ్యమని, ఈ యొక్క అపూర్వమైన అవకాశం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన బీసీ ముఖ్యమంత్రి కలను నెరవేర్చుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.




## దేవరకొండలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ :బాబాసాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న బుర్రి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ భారత దేశానికి రాజ్యాంగ%శీ% ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని స్వతంత్రానికి పూర్వం దేశ ప్రజలకు వలస పాలకుల రాజరికపు పాలకుల పాలనలో కేవలం పాలకులు చెప్పింది అమలయ్యేదని భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ కోట్లాదిమంది ప్రజలకు విద్య వైద్యం సదుపాయాలు హక్కుగా పొందే అవకాశం తో పాటు అనేక పరిపాలన రాజకీయ సామాజిక ఆర్థిక హక్కులు ప్రజలకు భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా. కల్పించబడ్డాయని ఆయన అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ ప్రజలందరికీ కల్పించారని భారత రాజ్యాంగ నిర్మాణంలో బాబాసాహెబ్ పాత్ర మరువలేనిదని ఆయన యొక్క సేవలను కొని యాడారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చేరిక విజయకుమార్ ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ నాయకులు జిల్లా రాములు చేపూరి రాజేష్. వ స్కుల రాజ్ కుమార్. బూడిగ గిరి తదితరులు పాల్గొన్నారు..



## డబుల్ ఇంజన్ సర్కారే ప్రజలకు శ్రీరామరక్ష

వార్త మిర్రర్ జడ్చర్ల నవంబర్ 26:పువ్వు గుర్తుకు ఓటు వేయాలని నమూనా బ్యాలెట్ పేపర్ తో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జడ్చర్ల బిజెపి అభ్యర్థి జక్కుల చిత్తరంజన్ దాస్ ప్రజలతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ఇంటింటికి వివరించడం కరోనా వాక్సిన్ ఆన్న యోజన పథకం కింద ప్రతినెలా 5 కిలోల బియ్యం అలాగే 2023 నుండీ 2028 వరకూ ప్రతి నెలకు 5 కిలోల బియ్యం ఇవ్వటం అలాగే ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కిసాన్ సమ్మాన్ నిది కింద మూడు విడుతల 2000 చొప్పున సంవత్సరానికి 6000 రైతులకు బ్యాంక్ అకౌంట్ జమా చేయడం అలాగే బిజేపి మెనిపోస్టు ప్రతీ క్వింట వడ్లకు 3100 రూపాయల చొప్పున మరియు ఉచిత విద్య వైద్యం ఎరువుల పై సబ్సిడీ 4 సిలిండర్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో శ్వేతా దాస్ బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ, జిల్లా రైతు మోర్చా ఉపాధ్యక్షులు వనపర్తి నర్సిములు, కొంగలి శ్రీకాంత్, ఆదిత్య, సింగల్ విండో డైరెక్టర్ తక్కనపల్లి రాజు, అల్లె మధు, వాస రాము, అన్మగళ్ళ బాలరాజ్ పలువురు బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



## బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపుకై బిజెపి పట్టణ మహిళా అధ్యక్షురాలు ప్రచారం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 26 కోరుట్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపు కోసం బిజెపి మహిళా పట్టణ అధ్యక్షురాలు ఐలాపురం పద్మారాణి. ఇంటింటికి తిరుగుతూ మోడీ ప్రవేశపడుతున్న పథకాల గురించి ప్రచారం చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద్ గెలుపు కోసం కోరుట్ల పట్టణ మహిళ మో ర్చ సభ్యులు పట్టణంలో హాస్పిటల్ లోని వివిధ డాక్టర్స్ ని కలిసి అరవింద్ గెలుపు కోసం కృషి చెయ్యాలని కోరడం జరిగింది తెలంగాణ బీజేపీ సంకల్ప్ పత్రం (మ్యానిఫెస్టో) విడుదల చేసిన అమిత్ షా తెలంగాణ ప్రజలకు అన్ని విధాల పథకాలు వర్తించాలని.. సకల జనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో సంకల్ప్ పత్రం విడుదల ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో అర్హత గల కుటుంబాలకు 10 లక్షల వరకు ఉచిత వైద్యం. రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచితంగా సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్షలు.ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్ ఉన్న పేద కుటుంబాలకు సంవత్సరానికి 4 ఉచిత సిలిండర్ రీఫిల్ లు. గల్ఫ్ లో ఉన్న కార్మికుల కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు.ఆడబిడ్డ భరోసా కింద అమ్మాయి పుట్టిన సంవత్సరం బీజేపీ ప్రభుత్వమే ఫిక్సిడ్ డిపాజిట్ చేస్తుంది. అమ్మాయికి 21 సంవత్సరాలు చేరిన తర్వాత 2 లక్షల రూపాయలు విత్ డ్రా చేసోవచ్చు.ప్రస్తుతం కేంద్రం ఎకరాకు ప్రతీ పంట పై ఎరువుల పై అందిస్తున్న రూ.18,000 సబ్సిడీకి తోడు అదనంగా చిన్న, సన్నకారు రైతులకు రూ.2500 అందించనుంది. రాజ్యాంగ విరుద్ధంగా ప్రస్తుతం అమల్లో ఉన్న మత ప్రాతిపదికన అందిస్తున్న రిజర్వేషన్లను ఎత్తవేసి ఆ వాటా రిజర్వేషన్లను వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు అందించనుంది.॰ మోడీ యొక్క పథకాలను అన్ని విధాల ఇంప్లిమెంట్ అయ్యేలా మన కోరుట్ల నియోజకవర్గం అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి పౌరునికి ప్రతి సభ్యురాలికి అన్ని పథకాలు అందేలా చూస్తారని కోరారుమహిళ మోర్చా అధ్యక్షురాలు -ఐలపురం పద్మరాని,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్ణిమచౌదరి,ప్రధాన కార్యదర్శి - ప్రియాంక , గాయత్రి,ఉపాధ్యక్షురాలు, మాధురి, స్వప్న కార్యదర్శులు,లావణ్య, సుజాత, లత, మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలు మార్పు కోరుతున్నారు.. వాస్తవాలు మాట్లాడాలి..లివాస్తవాలు వక్రీకరించొద్దు

### విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కెసిఆర్ ఇందిరాగాంధీ ఐ కాంగ్రెస్లు పార్టీలో ఓనమాలు నేర్చుకొని ఇందిరాగాంధీని విమర్శించడం సిగ్గుచేటు అన్నాడు.అప్పుడున్న పరిస్థితుల్లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధిస్తే నేను విభేదించానని కేసీఆర్ సమర్థించాలని జీవన్ రెడ్డి గుర్తు చేశారు20 లక్షల ఎకరాల మిగులు భూములు పంపిణీ చేశామని గుర్తు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గిరిజన లంబాడాలు సీమాంధ్రలో గిరిజనులుగా తెలంగాణలో బీసీలుగా ఉంటే, వారిని లంబడాలాను గిరిజనులుగా గుర్తించి, ఆత్మస్థైర్యం కల్పించమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇందిరామ్మ రాజ్యం తెస్తామంటే కేసీఆర్ ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు.కెసిఆర్ అవకాశవాదం ఎత్తిచూపెందుకే కేసీఆర్ పై పోటీ చేశానని జీవన్ రెడ్డి అన్నారు.తాను తెలంగాణ ఉద్యమ సాధనలో భాగంగా మూడు రోజులు జైల్లో ఉన్నానని కేసీఆర్ ఎన్ని రోజులు జైల్లో ఉన్నారో తెలియదన్నారు.తెలంగాణ సాధన కోసం ఒక్కడే దీక్ష చేసినట్టు ఒక్కడే ఉద్యమించినట్టు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 1200 మంది యువకులు ఆత్మ బలిదానాలకు పాల్పడితే సోనియా గాంధీ చలించి శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ రాజకీయంగా ఉనికి కోల్పోతుందని తెలిసిన తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చారన్నారు.కెసిఆర్ సమైక్యవాదులను పక్కలో పెట్టుకొని తెలంగాణ వాదులను బయటికి నెట్టారు.తెలంగాణ రాష్ట్రం కోసం కాంగ్రెస్లో ఉండి కూడా ఎదిరించానని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజ్ కేటాయించామని, జిల్లా కేంద్రం ఏర్పాటు చేశామని గొప్పలు చెప్తున్నారు..జగిత్యాల జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అర్హత లేదా అని నిలదీశారు.కరీంనగర్ జిల్లా తర్వాత జనాభా ప్రాతిపదికన భౌగోళికంగా జిల్లాగా ఏర్పాటు చెందుకు ముందుగా కేవలం జగిత్యాలకే అర్హత ఉందన్నారు.33 జిల్లాలు ఏర్పాటు చేయడంలో భాగంగా జగిత్యాల జిల్లా ఏర్పాటు చేశారని, మెడికల్ కళాశాలలు సైతం జిల్లాకోటి ఏర్పాటు చేయడం భాగంగానే ఏర్పాటు చేశారని జీవన్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రాంతానికి జేఎన్టీయూ కేటాయిస్తే అది జగిత్యాలక్ రహదారిని మంజూరు చేసి న అన్నారు.నిత్యం ఇదే దారి వెంట ఫామౌజ్ కు వెళ్తున్నారని గుర్తు చేశారు..ఉమ్మడి రాష్ట్రంలో రోళ్ల వాగు ఎస్సారెస్పీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్గా ఏర్పాటు చేశామని, అన్నారు.రోల్లవాగు ప్రాజెక్టు ఎనిమిదేల్లు గడుస్తున్నా నేటికి షట్టర్లు కూడా బిగించ లేదన్నారు.గతేడాది రొల్ల వాగు కట్ట తెగి చేపలు గంగ పాలయ్యాయని భూములు కోత గురయ్యాయని అన్నారు.రోల్లవాగు కు సంబంధించి నిర్మాణం లోపం సాంకేతిక లోపంతో కట్ట తేగిందని కేసీఆర్కు లేఖలు రాసిన పట్టించుకోలేదన్నారు.మీలాగా నోరు పారేసుకోనని వాస్తవాలు మీ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించేందుకు మాత్రమే ప్రయత్నం చేస్తానని కేసీఆర్ను సమాధానం చెప్పారు.వేలాది మంది రైతులతో అదనపు వినియోగం పన్ను నిలిపివేయాలని 12 గంటలైనా కరెంటు ఇవ్వాలని ధర్నా చేస్తే చివరికి 12 గంటలకు ఒప్పందం కుదిరింది అన్నారు.12 గంటలకు నుంచి విద్యుత్ సరఫరా చేసే పరిస్థితి లేదని సిఎండి అన్నారని గుర్తు చేశారు.రైతంగం విద్యార్థులు మహిళలు యువకులు సమస్యలు ఉన్నవారందరికీ వారి హక్కులు కల్పించేందుకు తాను ఆయుధం అవుతానని జీవన్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పథకాలు అన్ని అమలు చేస్తామన్నారు.కాంగ్రెస్ పాలనలో ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేశామని సకాలంలో చెల్లించిన వారికి 5000 ప్రోత్సాహకం అందించామని గుర్తు చేశారు.మంత్రిగా ఉండి కూడా రైతుల కోసం రోడ్డుకి ధర్నా చేశామని జీవన్ రెడ్డి అన్నారు.రైతులకు మద్దతు ధరకు అదనంగా 500 కల్పిస్తామన్నారు.గల్ఫ్ లో మృతి చెందిన కార్మికులను ఆదుకోవద్దా కాంగ్రెస్ పాలనలో మృతుల కుటుంబాలకు లక్ష రూపాయలు ఇచ్చినం..తెలంగాణ వచ్చిన తర్వాత 5 లక్షలు పరిహారం ఇస్తామని ఒక్కరికి కూడా పరిహారం అందించలేదు.గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని నిలదీశారుగల్ఫ్ సంక్షేమం బోర్డు ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైంది అన్నారు.కెసిఆర్ మంత్రి పదవి లేక ఉద్యమం చేసిండు అని విమర్శించారు.ధరణి తో రైతుల హక్కులు తీసేసింద్రు.ధరణితో భూస్వాములు అమ్ముకున్న భూములను మళ్లీ కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.కాంగ్రెస్ పాలనలో పట్టా మార్పిడి ఉచితంగా చేసామని అన్నారు..కెసిఆర్ కి పట్టమార్పిడి కోసం 2500 వసూలు చేస్తున్నారని అది కేసీఆర్ పన్ను అని జీవన్ రెడ్డి అన్నారు..ధరణిని సమీక్షించాలని ఏర్పాటు చేయాలని శాసనసభలో మొత్తుకున్నమని అన్నారు.అంకెల గారడీ కాదు పదేళ్లలో మైనార్టీల కోసం కేటాయించింది ఎంత.. ఖర్చు చేసిందంతా ఇంటింటా కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేస్తామని అన్నారు.కెసిఆర్ వాస్తవాలు వక్రీకరించి మాట్లాడోద్దని జీవన్ రెడ్డి హితవు పలికారు.



## చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి భీం భరత్ గెలుపు తథ్యం: సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి

శంకర్పల్లి: నవంబర్ 26: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అధిక మెజార్టీతో గెలుపొందడం తథ్యమని శంకర్పల్లి మండల సొసైటీ డైరెక్టర్ కాడిగళ్ళ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామంలో మండల నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పక్కగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేస్తామని వివరించారు. బిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిచెందారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. చేవెళ్ల ప్రాంతంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య తన స్వంత కుటుంబంలోనే నలుగురు పదువులు అనుభవిస్తున్నారన్నారు. వారి కుటుంబ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. గతంలో తెదేపా నుంచి కాంగ్రెస్ లోకి మారి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్లోకి మారిన ఆయన బీఆర్ఎస్ నుంచి భాజపాలో చేరిన మాజీ ఎమ్మెల్యే రత్నంను చేవెళ్ల ప్రాంత ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనంతా అవినీతి మయమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ఓటమి పాలవుతుందన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీం భరత్ విజయం కోసం ఇంటింటి తిరిగి హస్తం గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శశికాంత్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్, నాయకులు శంకర్ పాల్గొన్నారు.



## ముస్లిం మైనార్టీ సోదరులు

## బిఆర్ఎస్ వైపే: మునిసిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి

శంకర్‌పల్లి: నవంబర్ 26: (వార్త మి|రర్ న్యూస్): ముస్లిం మైనార్టీ సోదరులు బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని శంకర్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణ పరిధిలోని పలు వార్డులలో ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు స్థానిక నాయకులు వివరించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి ఓటు వేస్తే వారి చేతుల్లో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుం దన్నారు. కాంగ్రెస్ పాలనలో మత ఘర్షణలు, బాంబు పేలుళ్లు, కర్ఫ్యూలు, ప్రజల మధ్య వైషమ్యాలు పెరిగి, రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్లో అది కారం, పదవుల కోసం కొట్లాడుకునే నాయకులు ఉన్నా రని, ప్రజలకు సేవ చేసేవారు లేరని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో మత కలహాలు, బాంబు పేలుళ్లు లేవని, ప్రజలంతా ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తు న్నారన్నారు. వ్యవసాయం గురించి అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు రేపు పాలన ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. మూడు గంటల కరెంటు, 10హెచ్ పి మోటర్లు సరిపోతాయని చెప్పడం వారి అవగాహన లోపానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లను ప్రజలు ఎప్పుడో తిరస్కరించారని, తెలంగాణను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ వైపే ప్రజలు ఉన్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలకు మోసపో వద్దని, కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎంను చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల గడ్డపై ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే కాలే యాదయ్య విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మునిసిపల్ పార్టీ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు మహమూద్, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, నాయకులు తాజుద్దీన్, ఇజాస్, విక్రాంత్ సింగ్, ముస్లిం సోదరులు ఉన్నారు.



## నేడు చేవెళ్ల కు రానున్న సీఎం కేసీఆర్

చేవెళ్ల: నవంబర్ 26: ( వార్త మి|రర్ న్యూస్): చేవెళ్ల మండల కేంద్రంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నారని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పారహ్ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ లో సభ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రతి ఒక్కరూ భారీ సంఖ్యలో హాజరై సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు.



## నమూనా బ్యాలెట్ పై

## అవగాహన కల్పిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

వార్త మి|రర్ జడ్చర్ల నవంబర్ 26:జడ్చర్ల అసెంబ్లీలో ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా"సి. లాక్ష్మారెడ్డి గెలుపు కోరకు ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారంలో భాగంగా నమూనా ఏవిఎం మిషన్ తో ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తు పై నొక్కించి ఓటు వేసే విధానాన్ని డెమో చూపిస్తూ 30వ తారీఖు బూతులో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోడీ పర్యటనతో బిజెపి గ్రాఫ్ గణనీయంగా పెరిగింది

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మి|రర్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బిజెపి పార్టీకి ప్రజలు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని, ప్రధాని నరేంద్రమోడీ పర్యటనతో బిజెపి గ్రాఫ్ గణనీయంగా పెరిగిందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. 30 తేదీన జరిగే ఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, శ్రీనివాస్ నాయక్, పురుషోత్తం, యువమోర్చా నాయకులు ప్రేమ్ సాయి, దేవేందర్, శివ, అరవింద్ రెడ్డి, వంశీ, మోహన్, నిఖిల్, నవీన్, సురేష్, సిద్దు పాల్గొన్నారు.

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ పూర్వ విద్యార్థిని గ్రాప్లింగ్

## రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో బంగారు పతకం సాధించిన గొంటి శ్రీనిధి



సికింద్రాబాద్, వార్త మి|రర్ నవంబర్ 26.. గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో భారత్ కు చెందిన రెజ్లింగ్ వర్ధమాన తార గొంటి శ్రీనిధి యాదవ్ రెండు బంగారు పతకాలు సాధించింది. గొంటి శ్రీనిధి పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ పూర్వవిద్యార్థి కావడంతో స్కూల్ యాజమాన్యం ఎంతో గర్వపడింది. ఆమె సాధించిన అత్యుత్తమ ప్రదర్శన వ్యక్తిగత పరాక్రమాన్ని మాత్రమే కాకుండా, అంతర్జాతీయ రెజ్లింగ్ వేదికపై భారతదేశం యొక్క బలాన్ని కూడా హైలైట్ చేసింది. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీకి అనుబంధంగా ఉన్న గచ్చిబౌలి స్టేడియంలో కోచ్ గా పనిచేసిన ఆమె తండ్రి గొంటి సుధాకర్ యాదవ్ మార్గదర్శకత్వంలో గొంటి శ్రీనిధి యాదవ్ చిన్న వయస్సులోనే రెజ్లింగ్లో ప్రయాణం ప్రారంభించింది. జిల్లా స్థాయి పోటీల నుంచి ప్రారంభించి, శ్రీనిధి 2019లో అండర్-15 సబ్-జూనియర్ మరియు జూనియర్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్లలో బంగారు పతకాలు సాధించింది. జిల్లా స్థాయిలో ఆమె సాధించిన విజయం జాతీయ గుర్తింపుకు మార్గం సుగమం చేసింది. 2021,2022లో ఝూర?ండ్ లో జరిగిన నేషనల్ సబ్ జూనియర్ గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న శ్రీనిధి రెండు సందర్భాల్లోనూ కాంస్య పతకాలను సాధించి అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అకాడమిక్ కమిట్మెంట్ల కారణంగా ఆమె పాల్గొనలేకపోయినప్పటికీ, ఆమె స్థిరమైన ప్రదర్శన 2022లో అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యేలా చేసింది. రష్యాలో జరిగిన ప్రపంచ గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ 2023లో, శ్రీనిధి స్వర్ణం సాధించడం ద్వారా అసమాన ప్రతిభను కనబరిచింది. ఆమె విజయాలు దేశానికి కీర్తిని తీసుకురావడమే కాకుండా ఆమె అంకితభావం మరియు కృషిని ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా శ్రీనిధి మాట్లాడుతూ తన ఆల్మా-మేటర్ గండిపేట్ లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ మల్కా కొమరయ్య, ప్రిన్సిపాల్ హేమ మాడభూషి తనకు విద్యతో పాటు ఆర్థిక విషయాలలో చేసిన సహాయానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలు, విద్యను సమతుల్యం చేయడంలో వారి ప్రోత్సాహం యొక్క ప్రాముఖ్యతను అథ్లెట్ నొక్కిచెప్పారు. శ్రీనిధి రెజ్లింగ్ లో మెరుస్తూ, దేశానికి, రాష్ట్రానికి, ఆమె పాఠశాలకు మరిన్ని అవార్డులు తీసుకురావాలని, రెజ్లింగ్ లో మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని, ప్రతి అడుగులోనూ రాణించేలా కృషి చేయాలని స్కూల్ యాజమాన్యం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ప్రకటించారు.



## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

## చేసిన పలువురు గౌడ సామాజిక వర్గ నేతలు

### చౌళ్లరామారం గ్రామంలో

### బిఆర్ఎస్ పార్టీలో చేరిన గౌడ సామాజిక వర్గం నేతలు

అడ్డగూడూర్ నవంబర్ 26( వార్త మి|రర్ న్యూస్)అడ్డగూడూరు: చౌళ్లరామారం గ్రామానికి చెందిన పలువురు గౌడ సామాజిక వర్గ కాంగ్రెస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అడ్డగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ రథసారథి కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిని బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.



## గిరిజనులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

వార్త మి|రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 26.గిరిజనులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి అన్నారు ఆదివారం వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్, లంబడిత ండా,పాలం పేట,ఇంచెం చెరువుపలి ,,నర్సాపూర్ ,జవహర్ నగర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యేకు పిచ్చిలేసినట్లు ఉంది.ఊరూరు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులను బూతులు తిడు తుంది. ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గరలోనే ఉంది గతం లో 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ మనరాష్ట్రానికి,ములుగు నియోజకవర్గానికి చేసిందేమిటని ప్రశ్నించారు. కేసిఆర్ ఒక్కడే తెలంగాణ కోసం చావు నోట్లో తలకాయ పెట్టి సాధించిండు. సాధించిన తెలంగాణ ఆగం కాకూడదని ఒక పాలకుని లాగా తెలంగాణ ప్రజల మీద ప్రేమతో రైతుబంధు,రైతు భీమా, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలతో ఆదుకున్నాడు 20 ఏండ్ల అనుభవం ఉండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ధనసరి సీతక్క ములుగు నియోజకవర్గ అభివృద్ధికి చేయాల్సిన పని గురించి కనీసం ఒక్క పని మీద అయినా కెసిఆర్ కు వినతిపత్రం ఇచ్చిందా అని అన్నారు.గిరిజనుల కు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు.మన ప్రాంత ప్రజల దగ్గర పోడు భూములను లాక్కొని చెట్లు పెట్టినప్పుడు నువ్వు ఎమ్మెల్యేవే కదా ఏమి చేసినావని అడుగుతు న్నానని అన్నారు.ఇంటింటి ప్రచా రంలో భాగంగా జవహర్ నగర్ లో 150 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి నాగజ్యోతి కందు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ సాంబారి సమ్మా రావు, జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణా రెడ్డి,పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్,జిల్లా సీనియర్ నాయకుడు మల్క రమేష్,గ్రామ అధ్యక్షులు, సర్పంచులు,వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారికి అపన్నాహస్తం అందించి

### ఆదుకోవాలని బాధితురాలు కుటుంబీకులు వేడుకుంటున్నారు



మెట్ పల్లి వార్త మి|రర్ నవంబర్ 26: మెట్ పల్లి పట్టణానికి చెందిన దాసరి విశ్వానికిపసిరికల జ్వరం రావడంతో ఆరోగ్యం విషమించి హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చావు బ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్న చిన్నారికి చేయూతనిచ్చి నిండు ప్రాణాన్ని కాపాడాలని బాధితురాలి తల్లి వేడుకుంటున్నది.చిన్నారికి తండ్రి లేక పోవడంతో డబ్బులు పెట్టుకోలేని పరిస్థితిలో ఉండడంతో సాయం చేసే వారిని ఈసందర్భం గావేడుకుంటున్నారు .వెంటిలేటర్ పై ఉన్న చిన్నారికి రోజుకు 30 నుండి 50 వేల వరకు డబ్బులు వెచ్చించడం జరుగుతుందని దయగల దాతలు మానవత దృక్పథంతో ముందుకు వచ్చి తండ్రి లేని చిన్నారిని కాపాడాలని బాధితురాలు కుటుంబీకులు దాతలను వేడుకుంటున్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి డబ్బులు సాయం చేసేవారు.ఈ చిరునామా కు దాసరి విశ్వాని (14),తండ్రిబీ కీ, శే, దాసరి అజయ్,కాలనీఇందిరానగర్,మెట్ పల్లి చిన్నారి అమ్మ -%ూఎఒశీబత్ అబఎ-ఎవతీ50100582108643×ఖీూజ-ఎణఖీజ0002323 దీఞబఅష్ట్ర,వీవజూఖ్రీశ్రీఅ%లి ఫోన్ పే లేదా గూగుల్ పే నంబర్ దాసరి లహరి 7702465995 కి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.



## బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ముగ్గురు ఒకటే

## కాంగ్రెస్ పార్టీ హయాంలోనే

## పేద ప్రజలకు మైనార్టీలకు ఎంతో అభివృద్ధి జరిగింది

కర్ణాటక ఎంపీ డాక్టర్ నసీర్ హుస్సేన్

మెట్ పల్లి వార్త మి|రర్ నవంబర్ 26:మెట్పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మైనార్టీ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక ఎంపీ నిజామాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ నాసిర్ హుస్సేన్, ఆసిఫ్ షౌకత్ ఖురేషి ,మహేర్ మోసిన్, హైదర్, నిజామాబాద్ డిసిసి ప్రెసిడెంట్ తాహిర్ బిన్ హుద్దనన్, కర్ణాటక ఎమ్మెల్యే అంజలి కొమిరెడ్డి కరం చంద్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం మూడు పార్టీలు ఒకటే అన్నారు తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ హయంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు పక్కనే పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యాలరీలు విజయవంతంగా నడుస్తున్నాయని అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత కచ్చితంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందిస్తామన్నారు అలాగే రైతు భరోసా మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం గృహలక్ష్మి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామన్నారు కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి జువ్వడి నచింగరావు భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించి అభివృద్ధి పతంలో నడిపించాలన్నారు



## బిజెపి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

వార్తమి|రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 26 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచాల మండలంలోని ఆగపల్లి, కాగజ్ గట్, జాపాల్, రంగాపూర్, చీదేడ్, దాత్ పల్లి, ఎల్లమ్మతండా, బోడకొండ, కొర్రతండా, సత్యం తాండ, ఆంబోత్ తాండ, లోయపల్లి గ్రామాల్లో పెద్ద ఎత్తున ఆదివారం ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ల రాకతో బీజేపీ గ్రాఫ్ అనూహ్యంగా పెరిగిపోయిందని, బిజెపి మేనిఫెస్టో చూసిన తర్వాత కొన్ని పార్టీలకు నిద్ర పట్టడం లేదని, మంద కృష్ణ మాదిగ పిలుపుతో ఎస్సి కులాల్లో బిజెపి గడప గడపకు చేరిందని అన్నారు. నియోజకవర్గంలో తమ బాధలు వినేందుకు మంచిరెడ్డి ఒక్కనాడు కూడా రాలేదని ప్రజలు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బీఆరెస్ దుర్మార్గాల గురించి కథలుగా చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో పోస్టులు చూసి వాపును బలుపు అనుకుంటున్నారని అన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ఇబ్రహీంపట్నంలో గెలిచేది బిజెపి నే అన్నారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, అర్జున్ రెడ్డి, బిజెపి మండల ఇంచార్జ్ పాండవుల జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షులు డా. రాజు, వింజమూరి వెంకట్ రెడ్డి, భాషయ్య, ప్రధానకార్యదర్శి రాజు, దళితమోర్చా ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రమేష్, యువమోర్చా అధ్యక్షుడు బండి రాజు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పల్లెపహడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ చేసే

## సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బిఆర్ఎస్ లో చేరికలి

## "మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్

## ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో చేరిక"

ఆత్మకూరు(ఎం)వార్త మి|రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహడ్ గ్రామంలో ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ చేసే సంక్షేమ పథకాలకు ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలోకి ఆలేరు అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించడం జరిగినది. చేరిన వారుగజ్జెల్లి నాగేష్, అల్లంచెట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ బలపర్చిన కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు

## కోసం పాటుపడుదాం సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

ఆత్మకూరు(ఎం)వార్త మి|రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల సిపిఐ పార్టీ కార్యాలయంలో ఎన్నికల సమన్వయ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలపరిచిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాలలో ప్రజలకు మరింత చేరువాయి ప్రచారం కొనసాగించాలని అన్నారు. అదేవిధంగా ఏదైతే కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే ప్రజలకి లబ్ధి పొందే ఆరు గ్యారంటీ పథకాలు విస్తృతంగా ఈ రెండు రోజుల ప్రచారంలో తెలియజేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల్ని చైతన్యవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, సిపిఐ నాయకులు పాశికంటి లక్ష్మీ నరసయ్య నేత, జక్కు దయాకర్ రెడ్డి,మారుపాకవెంకటేష్,ఎల్లంకి మహేష్, నరిగె యాదయ్య, కాల్వల నరసయ్య, పాల్గొన్నారు.

# అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించుదాం. కేసీఆర్ ను ఇంటికి పంపుదాం




## తిమ్మాపురం గ్రామ పంచాయతీ వద్ద రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ వద్ద ఆదివారం రోజున పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము ప్రస్తావన ప్రతిజ్ఞ చేయించారు.భారతదేశ ప్రజలమగు మేము భారతదేశమును సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమును, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన, వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోను, అవకాశములోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను, అఖండతను తప్పక ఒనగూర్చు సౌభ్రాతృత్వమును పెంపొందించుటకు, సత్యనిష్టాప ూర్వకముగా తీర్మా నించుకొని,ఈ1949వ సంవత్సరము నవంబరు ఇరువదిఆరవ దినమున మా సంవిధాన సభయందు ఇందుమూలముగా, ఈ సంవిధానమును అంగీకరించి ఆదిశాసనము చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.అని సంవిధానం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉక్కుర్తి రమేష్, ఉపాధి హామీ ఏఫ్ఏ నోముల రవిందర్ రెడ్డి, పంచాయతీ కారోబార్ కోల మచ్చగిరి, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ దేవరాజు గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మల్లయ్య, వేముల రాములమ్మ, బట్టు బిక్షపతి పాల్గొన్నారు



## ఆత్మకూరు(ఎం)మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము "ఇంచార్జి ఎంపీడీఓ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలాభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము ప్రస్తావన ప్రతిజ్ఞ చేయించారు.భారతదేశ ప్రజలమగు మేము భారతదేశమును సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమును, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన, వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోను, అవకాశములోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను, అఖండతను తప్పక ఒనగూర్చు సౌభ్రాతృత్వమును పెంపొందించుటకు, సత్యనిష్టాపూర్వకముగా తీర్మానించుకొని,ఈ1949వ సంవత్సరము నవంబరు ఇరువదిఆరవ దినమున మా సంవిధాన సభయందు ఇందుమూలముగా, ఈ సంవిధానమును అంగీకరించి ఆదిశాసనము చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.అని సంవిధానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలీ,సీనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్ గౌడ్,మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు,ఆత్మకూరు పంచాయతీ బిల్ కలెక్టర్ సుదర్శన్, కంప్యూటర్ ఆపరేటర్ సిహెచ్ నరేష్,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## లికాంగ్రెస్ పార్టీలో చేరిన మోదుబావి గూడెం బిఆర్ఎస్ యువజన నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య గెలుపు కోసం మండలంలోని మోదుగుబాయి గూడెం గ్రామ బిఆర్ఎస్ యువజన నాయకులు కవిడే ఐలయ్య, కవిడే మల్లయ్య, కవిడే మల్లేష్, కవిడే సురేష్, కవిడే సందీప్, బండ వెంకటేష్, బండ బీరయ్య, బండ నరేష్, బండ మహేష్, బండ నాగరాజు, బండ నరేందర్, బండ వినయ్, నాతి కృష్ణ, వట్టెపు శ్రీరాములు, వట్టెపు శ్రీను, వట్టేపు ప్రశాంత్, వంగాల సుధాకర్, బుష్గంపల నాగమల్లయ్య, అక్కనపల్లి సతీష్, నాతి సాయి కృష్ణ, నాతి రమేష్, నాతి ప్రశాంత్, వంగాల భాస్కర్, వంగాల రమేష్, వంగాల నాగరాజు, వంగాల కార్తీక్,గార్లు కప్రాయి పల్లి సర్పంచ్ సామ శ్రీనివాస్ రెడ్డి మరియు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుషిపాక ఉప్పలయ్య , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీకాంత్ గార్ల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఓబిసి సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గార్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మోదుబాయి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుషిపాక ఎల్లయ్య, బత్తిని చంద్రయ్య, నవీన్ కుమార్, అక్కెనపల్లి భాస్కర్, వట్టెపు ప్రదీప్, నరసింహ, బందయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోదుగుబావి గూడెంలో కాంగ్రెసు పార్టీలో చేరిన వారు బిఆర్ఎస్ పార్టీ వారు కాదు సర్పంచ్ బబ్బూరి మాధవి,గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టేకోల శ్రీహరి గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుగుబావి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెసు పార్టీలో చేరినారు అనేది అవాస్తవమని అన్నారు.కవిడే ఐలయ్య,కవీడే మల్లయ్య,కవీదే మల్లేష్ , కవిడే సురేష్, కవిడే సందీప్,బండ వెంకటేష్,బండ మహేష్,బండ నరేష్,బండ నాగరాజు,బండ నరేందర్ ,బండ వినయ్,బండ బీరయ,నాతి కృష్ణ,బుషిగంపల నాగమల్లేష్, పైన పేర్కొన్న వాళ్లంతా అసలు బిఆర్ఎస్ పార్టీ వాళ్లు కారు.వాళ్లంతా ఇంతకు ముందు బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీ వాళ్ళే..వాళ్లు కాంగ్రెస్ పార్టీ వాళ్ళే అసత్య ప్రచారాలు చేస్తున్నారు. దీన్ని మేము మోదుగుబావి గూడెం గ్రామ సర్పంచ్ బబ్బూరి మాధవి, మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కట్టేకోల శ్రీహరి గౌడ్,యూత్ అధ్యక్షుడు బత్తిని వెంకటేష్,మరియు గ్రామశా ఖ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.

### సీఎం కేసీఆర్ వేలకోట్లు అవినీతికి పాల్పడ్డాడు..

### సమ్మక్క, సారలమ్మల ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తాం

### కాంగ్రెస్ కు ఓటేస్తే జంపింగ్ లతో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుంది

### గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసిన ఘనత మాది.

### కేంద్ర హెూం శాఖా మంత్రి, బీజేపీ నేత అమిత్ షా

### ములుగులో బీజేపీ విజయ సంకల్ప సభ

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 26.ములుగు బీజేపీ అభ్యర్థి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ ను గెలిపిస్తే పేపర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని, బిల్ట్ ను పునరుద్ధరిస్తామని కేంద్ర హెూం శాఖా మంత్రి, బీజేపీ స్టార్ క్యాంపె యినర్ అమిత్ షా స్పష్టం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభు త్వం దేశంలోని ఆదివాసీ,గిరిజను ల అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన వారి అభివృద్ధిని పాతాళంలోకి నెట్టివేసిందని, ప్రాజెక్టులు, పథకాల పేరుతో వేలకోట్లు అవినీతికి పాల్పడి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని తీవ్ర విమర్శలు చేశారు. ములుగులోని సాధన హైస్కూల్ వద్ద ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన పార్టీ అభ్యర్థి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ ఆధ్వర్యంలో సకల జనుల విజయ సంకల్ప సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమా నికి కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధి పట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు చిత్తశుద్ధి లేదన్నా రు. పథకాల పేరుతో వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన సీఎం కేసీఆర్ ను గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగులో మాట్లాడలేనందుకు ములుగు ప్రజలు క్షమించాలన్న అమిత్ షా, వనదేవతలు సమ్మక్క, సారలమ్మలు, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వ రుల ఆశీర్వాదాలతో ములుగు గడ్డపై అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ములుగులో జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసి రూ.900ల కోట్లు మంజూరు చేస్తా భూమి కేటాయిం చలేని స్థితిలో బీఆర్ఎస్ సర్కారు ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే యూని వర్సిటీ పనులు ఆగిపోతాయ న్నారు. డాక్టర్ ప్రహ్లాద్ ను గెలిపిస్తే అదనంగా రూ.300ల కోట్లు కేటాయిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. యూనివర్సిటీ ఏర్పడితే గిరిజన, ఆదివాసీ పేద విద్యార్థులకు మేలు జరుగుతుందనే కారణంతోనే అడుగులు పడకుండా చూస్తున్నా రన్నారు.మేడారంకు జాతీయ హెూదా కల్పిస్తాం మేడారం సమ్మక్క, సారలమ్మలకు జాతీయ హెూదా కల్పిస్తామని, త్వరలోనే శుభవార్త వింటారని హామీ ఇచ్చారు. జాతీయ స్థాయిలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుచేశామని, గిరిజనుల ద్వారా సేకరిస్తున్న ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చి వారి ఆర్థిక ప్రమాణాలను మెరుగు పరుస్తా మన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పేద విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్స్ఇస్తుంటే సీఎం కేసీఆర్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. ములుగు జిల్లాలో బీఆర్ఎస్ ట్రైబల్, నాన్ ట్రైబల్స్ మధ్య గొడవలు పెడుతున్నారని, బీజేపీ అధికారంలోకి వస్తే పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని, ఏజెన్సీలోని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పట్టాలు ఇస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ గిరిజనుల వ్యతిరేకి.. కాంగ్రెస్ పార్టీ అంటేనే గిరిజనుల వ్యతిరేకి అని, అందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయన్నారు. కానీ, కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం రాష్ట్రపతిగా గిరిజన బిడ్డ ద్రౌపది ముర్మును బలోపేతం చేసి చిత్తశు ద్ధిని చాటుకున్నారన్నా రు. ఆదివాసీల యోధుడు బిర్సా ముండా ఉత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందని, వారి అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యం అని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా అత్యధికంగా గిరిజన ఎంపీలు, మంత్రులు ఉన్నది బీజేపీలోనే అని గుర్తుచేశారు. దేశ్ కి నేతా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయీ గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వ



శాఖను ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. 2013-14ముందు వరకు ప్రధాని మోదీ పదవి చేపట్టే వరకు కాంగ్రెస్ హయాంలో 24వేల కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయిస్తే, మోదీ వచ్చాక రూ.లక్ష కోట్లు చేసి ట్రైబల్స్ అభివృద్ధికి కృషి చేస్తున్నా రు. దేశవ్యాప్తంగా 7480 ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేశామని, 50లక్షల మందికి ఇండ్లు ఇచ్చామని, మరుగు దొడ్లు కట్టించామని స్పష్టం చేశారు. రైతులకు ప్రతీ ఏటా దేశ వ్యాప్తంగా రూ.6000లు అందజేస్తున్నామన్న అమిత్ షా, బీజేపీని గెలిపిస్తే రూ.12వేలు ఖాతాల్లో వేస్తామని పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే పేపర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ఓవైసీ నేతలకు భయపడు తున్నాడని, తాము సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని జరిపి తీరుతామన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే బీఆర్ఎస్ లోకి జంప్ అయ్యి మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందన్నారు.మిషన్ కాకతీయ లో రూ.22వేల కోట్ల రూపాయలు, ఔటర్ రింగ్ రోడ్డు మియాపూర్ భూముల వేలంలో వేలకోట్ల అవినీతి జరిగిందని, కాళేశ్వరంలో నే కేసీఆర్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల అవినీతి చేశారన్నారు. అయోధ్య రామమందిర దర్శనానికి జనవరి 22, 2024న బీజేపీ మీకు ఉచిత దర్శనాన్ని కల్పిస్తుందన్నారు.ములుగులో పేపర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి.హెూమంత్రిని కోరిన డాక్టర్ ప్రహ్లాద్ ములుగు జిల్లా మంగపేట మండలంలో ఉన్న బిల్ట్ కర్మాగా రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మూసి వేసిందని, దానిని తిరిగి పునరుద్ధ రించాలని బీజేపీ అభ్యర్థి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ హెూమంత్రి అమిత్ షాను కోరారు. దీనికి స్పందించిన అమిత్ షా తప్పకుండా అభ్యర్థి గెలిస్తే పునరుద్ధరణ చేపట్టి పేపర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్ ప్రహ్లాద్ మాట్లాడుతూ ములుగును అన్నిరంగాల్లో అభివృ ద్ధి చేస్తామన్న పాలకులు అథోగతి పాలు చేశారన్నారు. మా నాన్న మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ చేసిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ములుగుపై ఎప్పుడూ వివక్ష చూపుతున్నారన్నారు. అందుకు ములుగు జిల్లా ఏర్పాటు 2019, మల్లంపల్లి మండలం ప్రకటన 2023లో చేయడమేన న్నారు. ఆదివాసీ, గిరిజనులు, గిరిజనేతరుల అభివృద్ధికి అండగా ఉంటానని, తన చివరి శ్వాస వరకు పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడతానని డాక్టర్ ప్రహ్లాద్ స్పష్టం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు రాబోతోందని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఒకటవ నంబరులో ఉన్న కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రహ్లాద్ కోరారు. ఈ సందర్భంగా సుమారు 30వేల మంది సభకు హాజరై సక్సెస్ చేశారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, జిల్లా ఇన్చార్జి వెంకట రమణారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి నరోత్తంరెడ్డి, అభ్యర్థి ప్రహ్లాద్ సోదరి పద్మ, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, బీజేపీ రాష్ట్ర నాయకులు సూరపనేని వెంకట సురేష్, భూక్య రాజు నాయక్, భూక్య జవహర్ లాల్, వాంకు డోతు స్వరూప, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, గాజుల కృష్ణ, యువమోర్చ అధ్యక్షుడు కొత్త సురేందర్, జిల్లా అధికార ప్రతినిధి డి.వాసుదేవరెడ్డి, మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్, గట్టు మహేందర్, కె.కుటుంబరావు, ప్రశాంత్ రెడ్డి, రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బహుజన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం తుర్కపల్లి మండలంలలోని బహుజన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటున్న కెసిఆర్ ముదిరాజులకు కులవృత్తిని ప్రోత్సహిస్తూ , వాహనాలు ఇచ్చిన కెసిఆర్ గొల్ల కుర్మలకు గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించిన బిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ్స్ కు వైన్స్ లో 15 శాంతం , సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వర్ధంతి ప్రభుత్వం నిర్వహిస్తుంది. మరియు 50 సమత్సరాలకే పెన్షన్ ఇస్తున్న కెసిఆర్ అందుకు మన మందరం కారు గుర్తుకు ఓటు వేసి ఆలేరు ఎమ్మెల్యేను గెలిపిద్దాం. కెసిఆర్ ను సీఎం చేద్దాం అని బిక్షమయ్య గౌడ్ అన్నారు.




## పోస్టల్ బ్యాలెట్ ఇవ్వలేదని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ధర్నా

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిది నవంబర్ 26.ములుగు జిల్లా కేంద్రంలో ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యా యులు పోస్టల్ బ్యాలెట్ వినియో గించుకొనుటకు సంక్షేమ భవనం లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ఎదుట పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం లేదని ఉద్యోగ ఉపాధ్యా యులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి పీ ఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు అన్నవరం రవికాంత్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హాట్కర్ సమ్మయ్య, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గొప్ప సమ్మారావు, సి పీ ఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి మంకిడి రవిలు అవ్రయం లో వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు వచ్చిన ఉద్యోగులను సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోకుండా పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వకుండా రకరకాల కారణాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది ఉద్యోగులను ముప్పు తిప్పలు పెట్టి ఓటు హక్కు వినియోగించుకోకుండా చేసే ప్రయత్నం లా కనిపిస్తుంది అని, ఎలక్షన్ డ్యూటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు సరైన సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులకు ఓటు హక్కు విని యోగించుకోవడానికి ఒకరోజు ఓడి సౌకర్యం కల్పించాలని వారు ఎలక్షన్ కమిషన్ ను ఈ సందర్భం గా డిమాండ్ చేశారు.అనంతరం ఈ కొత్త విధానం వద్దు అని పాత విధానమే మేలని ఉద్యోగ ఉపాధ్యాయులు నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎట్టి సారయ్య, టీ ఎస్ యు టి ఎఫ్ జిల్లా కోశాధికారి పోదెం సమ్మయ్య, పి ఆర్ టి యు నాయకుడు కాసర్ల రమేష్, టీ ఎస్ యు టి ఎఫ్ నాయకులు కొమురెల్లి భూమిరెడ్డి అల్లం జగ్గారావు,తోలం కృష్ణయ్య, జబ్బరవి, పూసం లక్ష్మీనారాయణ, బిళ్ళ మల్లారెడ్డి, తులసి, మంజుల, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## పల్లెపహడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో చేరిక

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండలం పల్లెపహాడ్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్తపెల్లి కృష్ణమూర్తి కొత్తపెల్లి శ్రీను పంజాల వెంకటేష్ యువజన నాయకులు ఇందూరు గణేష్ కొత్తపెల్లి కృష్ణ ఆదివారం రోజు బీర్ల ఐలన్న సమక్షంలో జాయిన్ కావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ముందుకు వచ్చిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ సోనియాగాంధీ నాయకత్వం వర్ధిల్లాలి.రానున్నది రాహుల్ రాజ్యం. కాంగ్రెస్ ప్రభంజనం. రావాలి రావాలి కాంగ్రెస్ రావాలి. మార్పు మన తోటే మొదలవ్వాలి.. ఇదే చైతన్యం అభివృద్ధికి నాంది కావాలి.. జై కాంగ్రెస్ జై పల్లెపహాడ్ అంటూ కాంగ్రెసు పార్టీలో చేరిన నాయకులు అంటున్నారు.



## కాంగ్రెస్లో చేరిన మండల బిఆర్ఎస్ సర్పంచులు

మందమర్రి, నవంబర్ 26,వార్త మిర్రర్:-మండలంలోని బొక్కల గుట్ట, పులిమడుగు గ్రామ బిఆర్ఎస్ సర్పంచులు బొలిశెట్టి సువర్ణ, భుక్యా దేవీ లు చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు సువర్ణ భర్త, మాజీ ఎంపీపీ బొలిశెట్టి కనకయ్య, పులిమడుగు గ్రామ ఎంపీటీసీ ధరావత్ తిరుపతి లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరికి చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## పల్లవి అవేర్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26... పల్లవి అవేర్ ఇంటర్నేషనల్ స్కూల్లో వార్షిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి టాలెంట్ 21 మేనేజ్మెంట్ సీఈఓ కమ్ ఫౌండర్ గురిందర పాల్ సింగ్ సెరిమోనియల్ గార్డ్ ఆఫ్ హానర్తో కార్యక్రమం ప్రారంభమైంది. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సీఓఓ మల్కా యశస్వి, అకాడమిక్స్ డైరెక్టర్ సుధా తురగ, స్కూల్ డైరెక్టర్ అనిత రెడ్డి, ప్రిన్సిపాల్ చారు జైన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో సాధించిన వారిని ఈ సందర్భంగా సన్మానించారు. విద్యార్థులు నృత్యాలు, పాటలు, నాటక ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయ దుస్తులు, లయబద్ధమైన సంగీత దరువులు, కళాకారులత ఉత్సాహంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాయి. కార్యక్రమ విశేషాల కళావైభవానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉర్రూతలూగారు. చివరగా ప్రిన్సిపాల్ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.



## లిపోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కూడలిలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కూడలిలో ఆదివారం రోజున గనగానీ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము ప్రస్తావన ప్రతిజ్ఞ చేయించారు.భారతదేశ ప్రజలమగు మేము భారతదేశమును సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమును, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన, వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోను, అవకాశములోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను, అఖండతను తప్పక ఒనగూర్చు సౌభ్రాతృత్వమును పెంపొందించుటకు, సత్యనిష్టాపూర్వకముగా తీర్మానించుకొని,ఈ1949వ సంవత్సరము నవంబరు ఇరువదిఆరవ దినమున మా సంవిధాన సభయందు ఇందుమూలముగా, ఈ సంవిధానమును అంగీకరించి ఆదిశాసనము చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.అని సంవిధానం చేయించారు. ఈ కార్యక్రమంలో గనగానీ మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నాగుల రాజు,నాగుల యాదగిరి, నాగుల రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కార్మికుల సొంతింటి కలలను నెరవేర్చే వారికే ఓటు

మందమర్రి, నవంబర్ 26,వార్త మిర్రర్:-సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను నెరవేర్చే పార్టీకే ఓటు వేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు కోరారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కరించే పార్టీకే ఓటు వేయాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం రామకృష్ణాపూర్,మందమర్రి లో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెన్నూర్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ మద్దతు ఇవ్వాలని రామకృష్ణాపూర్ లోని సిఐటియు కార్యాలయం లో కోరడం జరిగిందని తెలిపారు.దానిపై స్పందిస్తూ, గత ప్రభుత్వం సింగరేణి కార్మికులకు సొంతింటి కల హామీ ఇచ్చి, నెరవేర్చ లేదని, అలవెన్స్ లపై ఐటీ మాఫీ చేయాలేదని వివరించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన బొగ్గు గనుల వేలం ప్రక్రియతో కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, కొత్త బొగ్గు గనులు తెరిపించాలని,అదేవిధంగా సింగరేణి బకాయిలు వసూలు చేయించి, సింగరేణికి భవిష్యత్తు కల్పించాలని, మారుపేర్లను వన్ టైం సెటిల్మెంట్ కింద సవరించాలని, డిపెండెంట్ల వయస్సును పెంచాలని చేసిన ఒప్పందాలను ఇప్పటివరకు యాజమాన్యం అమలు చేయడం లేదని, సిఎస్ఆర్ నిధులతో ఎక్కడెక్కడో అభివృద్ధి చేసే ప్రభుత్వం, కార్మిక కాలనీలలోని రోడ్లు డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరించడం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.వీటిపై కార్మిక వర్గానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతూ, కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య,నాయకులు జడలప్రవీణ్,జోరుక వెంకటేష్, శ్రీధర్, అలవాల సంజీవ్,బేతి భరత్, లింగాల రమేష్, బుద్దే సురేష్, చైతన్య రెడ్డి,బంగారు శ్రీనివాస్, కోడిమల శ్రీనివాస్, దెబ్బటి తిరుపతి, అలవాల అభిలాష్, వడ్లకొండ శివ, ఎండి తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## నమూనా బ్యాలెట్ పై అవగాహన కల్పిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ జడ్చర్ల నవంబర్ 26:జడ్చర్ల అసెంబ్లీలో ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా"సి. లాక్ష్మారెడ్డి గెలుపు కోరకు ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారంలో భాగంగా నమూనా ఏవిఎం మిషన్ తో ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తు పై నొక్కించి ఓటు వేసే విధానాన్ని డెమో చూపిస్తూ 30వ తారీఖు బూతులో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తుర్కలషాపురం గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలషాపుర్ గ్రామంలో ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెల్పిచాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమం భాగంగా మాట్లాడుతున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ .గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలని కోరారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు అభివృద్ధి చెందాలి అంటే బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కేసీఆర్ మూడో విడత ముఖ్యమంత్రి కావాలని, ఆలేరులో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలిస్తే ఆలేరు అభివృద్ధి చెందుతుందని కారు గుర్తుకు ఓటు వేసి గెలుపు దిశగా అడుగులు వేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26... భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఉస్మానియా యనివర్సిటీ పరిశోధక విద్యార్థి ఉద్యమ నాయకుడు తీగల శివకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఓయూలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమ్ ఆర్మీ స్టూడెంట్ ఫెడరేషన్ తీగల శివ కుమార్ పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తీగల శివ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ లోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కల్గిన దేశం గా భారతదేశం అవతరించిదానారు.భారత రాజ్యాగ ప్రవేశిక లో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌఖికత్వం నీ పొందుపార్చటం ద్వారా ఒక మనిషి కీ ఒక ఓటు హక్కు నీ ఇచ్చి దేశ పౌరులకు సమాన హక్కులను కలిగించిందన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యంగం ద్వార అతి సామాన్య పౌరుని కూడా ప్రజాస్వామ్య ఎన్నికల పద్దతి ద్వారా దేశ ప్రధాని ఆయ్యే అధికారం కల్పించారని,ఆర్టికిల్ 32 ద్వార ఒక పౌరుడు తన ప్రాథమిక హక్కులకు భంగం కల్గితే నేరుగా సుప్రీంకోర్టు కి వెళ్ళే హక్కులను రాజ్యాంగం కల్పించింది అన్నారు. ఆర్టికల్ 17 ద్వారా అంటరానితనం నిషేదం విధించింది. మహిళా కు సమన హక్కులను భారత రాజ్యాంగ కల్పించింది అనీ ,ఇంత గొప్ప రాజ్యాంగం నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతుంది అని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భీమ్ ఆర్మీ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి నాయకులు నెమ్మది నాగరాజు, ప్రభాకర్ శోభన్,గడ్డం ప్రవీణ్,మహేష్,సురేష్,,గణేష్, నాగరాజు,నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రకాష్ గౌడ్ గెలిపే పల్లె ప్రగతికి మలుపు పాలమాకుల గ్రామంలో భారీ ఎత్తున ఎన్నికల ప్రచారం

శంషాబాద్ వార్త మిర్రర్ ప్రకాష్ గౌడ్ తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రకాష్ గౌడ్ గెలుపే పల్లె ప్రగతికి మలుపు ప్రకాష్ గౌడ్ ను గెలిపించుకుందాం అభివృద్ధిని కాపాడుదాం అంటూ శంషాబాద్ లో ఆదివారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పోరాట సమితి అధ్యక్షుడు ఉమ్లా నాయక్ పాలమాకుల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా భారీ ఎత్తున నేతలు, కార్యకర్తలతో గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి చేపట్టిన పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ హయాంలో ఏనాడు కూడా గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదని టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే గ్రామాల అభివృద్ధి ఊపు అందుకుందని వివరించారు. పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు మిషన్ కాకతీయ చెరువుల మరమ్మత్తులు సిసి రోడ్లు కాలువలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. అన్నారు ప్రకాష్ గౌడ్ నిరంతరం గ్రామంలో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు అందుకే ప్రకాష్ గౌడ్ విజయాన్ని అందిస్తే పల్లె సీమలో మరింత అద్భుతంగా స్వరంగా సుందరంగా మారుతాయని అన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాల గురించి ఇంటింటా వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు ప్రచారంలో తమను ఇంతగానో ఆదరిస్తున్నారని వారి ఓటు ప్రకాష్ గౌడ్ వేస్తామని హామీ ఇస్తున్నారని ప్రజా స్పందన తమ పార్టీకి నూతనంగా ఉందని ఆయన వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ శ్రావణ్ గౌడ్, గుడాల కృష్ణ, అశోక్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## రాయికల్ మండలంలో గడపగడపకు ప్రచారం చేసిన బిజెపి అభ్యర్థి భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26 రాయికల్ మండలం చర్ల కొండాపూర్ మరియు వడ్డె లింగాపూర్ గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన డా.బోగ శ్రావణి. రాయికల్ పట్టణంలోని 1వ వార్డు, 9వ వార్డు, మరియు 7 వ వార్డులలో బిజెపి నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.అలాగే జగిత్యాల గడ్డమీద ఈసారి బిజెపి జెండా ఎగరవేయాలని ఆడబిడ్డ డాక్టర్ బోగ శ్రావణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమం లో రైతు సమితి నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు అన్నవేని వేణు, ఎంపీటీసీ రాజనాల మధు, బూత్ అధ్యక్షులు మానాల వెంకటేష్, హరీష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సాయిరాజ్ గౌడ్, మండల గీత సెల్ జాయింట్ కన్వీనర్ రమేష్, వార్డ్ మెంబెర్ రాజు, సీనియర్ నాయకులు తిరుపతి, రాజు, తిరుపతి, వేణు, మధు, వెంకటేష్, తిరుపతి రమేష్, సందీప్ రాజేందేర్ తిరుపతి నరేష్ బన్ను కుమార్ వెంకన్న వెంకటేష్ రమేష్ ప్రణయ్ కిరణ్ రాజేష్ రంజిత్ , వై ఎఫ్ వై యూత్ సభ్యులు మరియు మండల పదాధికారులు, బిజెపి సీనియర్ నాయకులు,రాయికల్ పట్టణ నాయకులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు ఉన్నారు.



## సేవకుడిలా పనిచేస్తా అవకాశమివ్వండి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్

శంకర్‌పల్లి: నవంబర్ 26: (వార్త మిర్రర్ న్యూస్): సేవకుడిలా పనిచేస్తా అవకాశం ఇవ్వండి అని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకర్‌పల్లి మండల పరిధిలోనికొత్తగూడెం, లచ్చిరెడ్డి గూడ,చిన్న రెడ్డి గూడ గ్రామాలలో గడప గడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భీం భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డులు, ఇండ్లు, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలు ఉన్నాయన్నారు.గ్రామాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమైతుందన్నారు.పేద ప్రజల సమష్యల కోసం 20 సంవత్సరాలనుండి ఎన్నో పోరాటలు చేస్తున్నాను. ఈ ప్రాంతం యొక్క సమస్యలు అన్ని మాకు తెలుసు అని, చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అన్ని సమష్యలను పరిష్కారం చేస్తామని భరోస ఇచ్చారు.చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య 10 సంవత్సరాలనుండి అధికారంలో ఉండి ఏమి అభివృద్ధి చేయలేదు కానీ ఆయన కుటుంబాన్ని, ఆర్థికంగా, రాజకీయంగా, అభివృద్ధి చేసుకున్నాడని దుయ్యబట్టారు. వేల కోట్లు రూపాయలు సంపాదించుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పోడుభూములకు, లావణ్య పట్టా భూములకు పట్టాలు ఇస్తామని తెలియజేశారు.చేవెళ్ల నియోజకవర్గ ప్రజల మీద కాలె యాదయ్యకు చిత్త శుద్ధి లేదు, ప్రజల కోసం ఏనాడూ పనిచేయలేదు, మన పిల్లల భవిషత్తు మన భవిషత్తు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో నడిపిస్తానని భరోసా ఇచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే రైతులకు 200000(రెండు ) లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.తల్లి సోనియా గాంధీ గారు ఇచ్చిన 6 హామీలైన 1.మహాలక్ష్మి 2.రైతు భరోసా 3. గృహ జ్యోతి 4.ఇందిరమ్మ ఇండ్లు 5. యువ వికాసం 6.చేయూత పథకాలతో పాటు నిరుపేద కుటుంబాల ఆడపిల్ల పెళ్ళి కానుకగా ఒక లక్ష రూపాయలు (100000) మరియు తులం బంగారం గురించి వివరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు వై ప్రకాష్, నాయకులు బల్వంత్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, కార్యకర్తలు ఉన్నారు.




## వివేక్ ఉద్యోగ అవకాశాల కల్పన హాస్యాస్పదం ఎస్సిఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

భారతదేశంలోని ధనవంతుల జాబితాలో స్థానం దక్కించుకున్న గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో ఫ్యాక్టరీ స్థాపించి, నిరుద్యోగులకు ఉపాధి హామీ కల్పించలేదని, సార్వత్రిక ఎన్నికల సమయంలో 45 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని మాట్లాడడం హాస్యాస్పదమని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఆదివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్ పార్టీ హయాంలోని ఆజ్యం పోశారని ఆరోపించారు. నిలకడ లేని వివేక్ బిజెపి పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకులను విమర్శించడం మానుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యంతో కార్మికులకు చెల్లించాల్సిన జీతభత్యాలు, అలవెన్సులు, వేజ్ బోర్డ్ ఏరియస్, లాభాల వాటాను చెల్లించడానికి సింగరేణి ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టిందని, సంస్థకు చెల్లించాల్సిన 26 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా, సింగరేణి సంస్థను నష్టాల ఊబిలోకి నెడుతూ, కార్మికుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే సింగరేణి కార్మికులకు ఆదాయ పన్నును తిరిగి చెల్లించడం,కార్మికుల సొంతింటి కల సాకారనికై 250 గజాల భూమి, 50 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాన్ని అందిస్తామని, నూతన భూగర్భ బొగ్గు గనులు మంజూరు,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు క్యాతం వెంకటరమణ,నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల రమేష్,సీనియర్ నాయకులు దీక్షితులు,పట్టణ ఇంచార్జ్ మార్త కుమారస్వామి, నాయకులు రాంటెంకి దుర్గరాజు,మేకల రమేష్, రాయమల్లు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు... బీజేపీఅభ్యర్థి మేకల

### బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26 ..తొమ్మిదిన్నర ఏండ్లుగా అధికారంలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి అన్నారు. ఏనాడు ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మరోసారి మోసం చేసేందుకు ఓట్ల కోసం వస్తున్నాడని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. మానికేశ్వరి నగర్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చి పద్మారావు విస్మరించారని, 10 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ఒక్కరికి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. సాయి నగర్ లో ఐదేళ్లు గడుస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి కాలేదని ఎద్దేవా చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. నియోజక వర్గం అంతా కలియ తిరుగుతూ లాలాపేటలో బహిరంగ సభ నిర్వహించారు. ర్యాలీలో ఈటేల రాజేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ యస్ కు వ్యతిరేక గాలి వీస్తుందని గాలిలో బీఆర్ఎస్ నాయకులు కొట్టుకుపోవడం ఖాయమన్నారు.సీఎం కేసీఆర్ పోటీ చేసే గజ్వేల్ లో కూడా ఓటమి పాలవుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కనకట్ల హరి, శారదా మల్లేష్, నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్, రాజేశ్వర్ రావు, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనివాస్ చారి, రామువర్మ, అనిత, ప్రకాష్ గౌడ్, కృష్ణ గౌడ్, జమ్మికుంట వేణు, ఉపేందర్ యాదవ్, సుక్క గణేష్ ముదిరాజ్, బిక్షపతి,తార్నాక డివిజన్ అధ్యక్షురాలు సత్యవతి, చరణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీకి ఘన స్వాగతం పలుకుదాం
## కాంగ్రెస్ విజయభేరి రోడ్ షో ను విజయవంతం చేద్దాం
## పాశం శివానంద్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి పట్టణ కేంద్రంలో శ్రీమతి సోనియా గాంధీ రోడ్ షో కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని తెలిపారు పాశం శివానంద్ భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని తెలిపారు రాష్ట్రంతో పాటు భువనగిరి నియోజకవర్గ మార్పు కోరుతుందని కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలిపారు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత భువనగిరి నియోజకవర్గ ప్రజల పైనే ఉందని తెలిపారు రోడ్ షో కార్యక్రమాన్ని భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని తెలిపారు పాశం శివానంద్ కునూరు ఎంపిటిసి భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



## స్థానికేతరులను పారద్రోలి స్థానికుడిని గెలిపించండి
## బిఎస్పి చెన్నూరు అభ్యర్థి దాసారపు శ్రీనివాస్

మందమర్రి, నవంబర్ 26,వార్త మిర్రర్:-చెన్నూరు నియోజకవర్గంలో ఉన్న బిఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులు ఇరువురు స్థానికేతురులని, వారిని పారద్రోలి,స్థానికుడైన తనను గెలిపించాలని బిఎస్పి చెన్నూరు అభ్యర్థి డాక్టర్ దాసారపు శ్రీనివాస్ కోరారు. తనతో పాటు పట్టణంలో చదువుకున్న పూర్వ విద్యార్థులతో పట్టణంలో పాతబస్టాండ్, ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి, యాపల్, మార్కెట్, పాలచెట్టు మీదుగా మంజునాథ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక జెడ్పి హెచ్ఎస్(ఒర్రెగడ్డ) పాఠశాల తనతో చదువుకున్న 1990- 91వ బ్యాచ్ విద్యార్థులతో బైక్ ర్యాలీ తీయడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో స్థానికేతురులైనటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాల్క సుమన్ స్థానికేతరులని, వారిని గెలిపిస్తే ఇక్కడ కేవలం పిఏ ల పాలన మాత్రమే ఉంటుందని ఆరోపించారు. ఇక్కడి బిడ్డగా ఇక్కడి ప్రజలకు సేవ చేసుకుంటానని తెలిపారు.స్థానికుడైన తనకు ఇక్కడి సమస్యలు నాకు తెలిసినంతగా స్థానికేతురులైనటువంటి అభ్యర్థులకు ఇక్కడి సమస్యలు ఏమీ తెలియవు అన్నారు.వైద్య వృత్తిలో ఉన్న నేను, నా భార్య ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించామని, ఇక ముందు సైతం చేస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు స్థానికుడైన తనను ఆదరించి, బిఎస్పి ఏనుగు గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.




## అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

మందమర్రి, నవంబర్ 26,వార్త మిర్రర్:-పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొరల బంగ్లా ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న మద్యన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పట్టణ ఎస్ఐ పి చంద్రకుమార్ తెలిపారు.ఈసందర్భంగా ఎస్ఐ చంద్ర కుమార్ మాట్లాడుతూ, సాయంత్రం పట్టణంలోని దొరల బంగ్లా వద్ద పట్టణ అదనపు ఎస్ఐ హరి శేఖర్ వాహనాలను తనిఖీ చేస్తుండగా రామకృష్ణాపూర్ పట్టణం మల్లికార్జున నగర్ కు చెందిన సందీప్ కుమార్ సింగ్ కారులో 1,36,630రూపాయల విలువ గల ఐఎంఎఫ్ఎల్ 690క్వార్టర్లు అక్రమంగా రవాణా చేస్తు పట్టబడ్డాడు. ఈమేరకు అతని పై కేసు నమోదు చేసి, మద్యాన్ని స్వాధీనం చేసుకొని, కారును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.



## యాచారం మండలంలో గ్రామ గ్రామాన టిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 26 అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం జనసంద్రమైన యాచారం మండలం చౌదర్‌పల్లి గ్రామం. ప్రజలు ఏకపక్షంగా కారు గుర్తుకే ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారు.చౌదర్‌పల్లి గ్రామంలో ప్రజలు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) కి జన నీరాజనం. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రజా సంక్షేమ పథకాలు గురించి జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటేసి తన తండ్రి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారిని భారీ మెజారిటితో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా ముందు ఉంటానని ప్రజలకు ప్రతిజ్ఞ చేశారు.



## ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి
## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య

వార్త మిర్రర్ జడ్చర్లనమూనా ఈవీఎంలపై మండల కేంద్రంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య.ఆదివారం ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి పార్టీ బలపరిచిన జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గోవర్ధన్ రెడ్డి, గోనెల రమేష్, కోస్గి మల్లేష్, రమేష్, వెంకటయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.



## పాస్టర్ సంఘీయులతో సమావేశం

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 26 ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ మందిరంలో పాస్టర్లు,సంఘస్థులతో సమావేశమైన ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి బిఆర్ఎస్ నాయకులు. మంచిరెడ్డికి మద్దతు తెలిపిన పాస్టర్లు, సంఘస్థులు. ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు కొరకు పాస్టర్లతో ప్రార్థన చేసిన పాస్టర్లు, సంఘస్థులు క్రిస్టియన్ లను అన్నీ విధాలుగా ఆదుకున్న కేసీఆర్ ప్రభుత్వం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని ఆశీర్వదించండి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, వినోద్ కుమార్,12వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు కొండిగారి త్రిలోక్ కుమార్ పెద్దరాజు, పాస్టర్లు జంగాయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు -మునుగోడు స్వతంత్ర అభ్యర్థుల వినూత్న ప్రదర్శన
## మమ్మల్ని గెలిపిస్తే నీకు సేవ చేస్తాం
## కందాడి మణిపాల్ రెడ్డి -ప్రజాపతి సత్యనారాయణ

మునుగోడు నియోజకవర్గంలో మునుగోడు పట్టణ కేంద్రంలో స్వతంత్ర అభ్యర్థులు ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాడి మణిపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రజాపతి సత్యనారాయణ మునుగోడు చౌరస్తాలో వినూత్న ప్రచారాన్ని చేశారు బిక్షటన చేస్తూ ఒకరు యువతని ప్రజలని తెలంగాణ ప్రభుత్వం బంది చేసిందని సంకెళ్ళతో నిరసన తెలిపిన కందాడి మణిపాల్ రెడ్డి ఇరువురు మాట్లాడుతూ "బిఆర్ఎస్" కాంగ్రెస్ బిజెపి "నాయకులను గెలిపిస్తే ప్రజలు బానిస సంకెళ్లు తప్పవని ప్రజలు బిక్షటన చేసుకోక తప్పదని ప్రజలకు తెలుపుతూ వినూత్న ప్రచారాన్ని చేస్తూ.! ప్రజలకు తెలియపరిచారు డబ్బు మధ్యానికి ప్రజలు ఓట్లు వేయొద్దని వేసి వాళ్ళని గెలిపిస్తే వాళ్ళు కోట్ల రూపాయల సంపాదనకే ప్రాధాన్యత ఇస్తారని ప్రజలకు సేవ చేయరని తెలిపారు ప్రజలకు సేవ చేసే మమ్మల్ని గెలిపిస్తే మీ సేవకు మేము సిద్ధంగా ఉన్నామని నియోజకవర్గాలని అభివృద్ధి చేస్తామని తెలిపారు స్వతంత్ర అభ్యర్థులు కందాడి మణిపాల్ రెడ్డి ప్రజాపతి సత్యనారాయణ



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య
## గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం చేస్తున్న కాంగ్రెసు నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెల్పించాలనీ ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థిస్తున్నా కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈవీఎం బ్యాలెట్ నమోనాను ప్రతి ఓటరుకు చూపిస్తూ ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జన్నాయికోడే యుగేందర్, డి భాస్కర్, ఎం వెంకన్న,తవిటి సిద్దులు, నాగం లక్ష్మారెడ్డి, రాగటి యాదగిరి, కానుకుంట్ల యాదగిరి,అంబోజు శ్రీనివాస్, తోండల అనిల్, తవిటి వెంకన్న,సిహెచ్ రాజు, తదితరులు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.





## బిజెపి పార్టీకి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు
## మునుగోడు లో గెలిచేది బిజెపి పార్టీ
## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బోయ లింగస్వామి

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 25చౌటుప్పల్ మండలం తుఫాన్ పేట, ఎల్లగిరి, గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం లో మునుగోడు అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపియాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బోయ లింగస్వామి మాదిగ మాస్ ప్రచారం నిర్వహించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ బోయ లింగస్వామి 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో 11న మాదిగల విశ్వరూప మాసభకు ముఖ్యఅతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ రావడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మీ పోరాటంలో నేను కూడా భాగస్వామిని అవుతానని మనందరి ముందట హామీ ఇవ్వడం జరిగింది. త్వరలోనే అందరూ శుభవార్త వింటారని తెలియజేశారు. దీనికి అందరూ కట్టుబడి ఉండి. ముందు నుండి బిజెపి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శిబోదులలింగస్వామి, పంతంగి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయ శ్రావణ్, పాల్గొన్నారు...





## రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 26 ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారవేగం పెంచిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. గ్రామ గ్రామాన ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్ కు హారతులు పట్టిన ప్రజలు. చింతపల్లి మండలం సాయిరెడ్డి గూడెం,కురంపల్లి, వింజమూరు, హరిజనాపురం, చింతపల్లి తదితర గ్రామలలో పాల్గొన్న దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్. బిఆర్ఎస్ పార్టీ రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి అభివృద్ధి చేశాము మరొకసారి ఆశీర్వదించమని ఆదివారం నాడు ఆయా గ్రామాల ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిల్యానాయక్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## పాలడుగు గ్రామంలో26/11 ముంబాయి
## ఉగ్ర దాడి లో అహర్నిశలు పోరాడి ప్రాణ త్యాగం చేసిన
## అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న యువత

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 26 : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామ యువత 26/11 ముంబాయి ఉగ్ర దాడిలో అహర్నిశలు పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. అమరవీరులకు జోహార్లు జైహింద్ జై భారత్ అంటు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల బిజెపి రూరల్ ఉపాధ్యక్షుడు గూదే మదుసూధన్ యాదవ్, రాజు, వెంకన్న తదితరులు పాల్గొని క్రోవ్వత్తులను వెలిగించి నివాళులు అర్పించారు.



## మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి
## మాతృమూర్తి వియోగం ౹ శోక సముద్రంలో బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ,నవంబర్ :- 26 (వార్త మిర్రర్ ) ఋ- మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ఇంటిలో విషాదం నెలకొంది. ఆదివారం సాయంత్రం లక్ష్మారెడ్డి మాతృమూర్తి వెంకటమ్మ అకాల మరణం చెందారు. ఎన్నికల ప్రచార సమయం దగ్గర పడటంతో ఎన్నికల ప్రచారంలో ఉన్న బత్తుల లక్ష్మారెడ్డికి విషయము తెలువడంతో హుటాహుటిన ఇంటికి చేరుకొని తన తల్లి పార్థివ దేహానికి పూలమాలనేసి కన్నీటి పర్వతం అయ్యారు. బి ఎల్ ఆర్ తల్లి మరణం తెలవడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తన తల్లి మరణ వార్తతో కన్నీటి పర్వతం అవుతున్న బత్తుల లక్ష్మారెడ్డిని పలువురు ఓదార్చారు. ఎన్నికల సమయం దగ్గర పడటంతో ఈ సంఘటన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పెను విషాదంగా ఉంటుంది.



## గులాబీ నాయకులకు నిరసన సెగ

చింతపల్లి, వార్తమిర్రర్ నవంబర్ 26శాసన సభ ఎన్నికల ప్రచార పర్వంలో ఆదివారం చింతపల్లి మండలం హరిజనాపురం గ్రామంలో పింక్ నాయకులకు నిరసన సెగ తగిలింది . బి. ఆర్.ఎస్ అఖండ విజయాన్ని కాంక్రీస్తూ హరిజమాపురం వెళ్ళిన నాయకులను ఓటర్లు నిలదీశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన దళితులకు మూడుఎకరాల భూమి ఏదని, గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, దళితబంధు, బి.సిబంధు, పార్టీకార్యకర్త లకేనా అని హరిజనాపురం గ్రామస్తులు ఎన్నికల ప్రచారాన్ని అడ్డించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఒక్క కుటుంబానికే పరిమితమైందని తెలంగాణ ఉధ్యమంలో అసువులు బాసిన అన్నల చరిత్ర మరిచారని నిలదీశారు. గ్రామాలలో మౌలిక వసతులు కరువయ్యాయని, పేక మేడళ్లా ఉన్న వైకుంటదామాల వల్ల కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూరిందని, డబుల్ బెడ్ రూముల పరిస్థితి ఏమిటని, వీటివల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని,అడిగారు. పించన్ పెంచి తెలంగాణ ప్రజలను తాగుబోతులను చేసిన ప్రత్వానికి ఓటెయ్యాలా అని తిట్ల పురాణం ప్రారంభించగా చేసేదిలేక పింకు నాయకులు వేనుదిరగడం జరిగింది.

# ఏడాది కాలంలోనే 570 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు

**అభివృద్ధి పనులన్నీ పూర్తి కావాలంటే మరొక అవకాశం ఇవ్వండి**

**ప్రతి గ్రామంలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం**

**కెసిఆర్ ఇచ్చిన హామీలతో ప్రజలంతా బీఆర్ఎస్ వైపు**

**మునుగోడు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**పల్లె పల్లెలో కూసుకుంట్ల ప్రచారానికి మహిళలు హారతులతో ఘన స్వాగతం**







**వార్త మిర్రర్ - సంస్థాన్ నారాయణపురం**

మునుగోడు నియోజకవర్గంలో సాగునీటి కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టులు పూర్తి కావాలంటే పల్లెలన్నీ సస్యశ్యామలంగా మారాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారం తుది అంకానికి చేరడంతో నియోజకవర్గంగా ఆయన సుడిగాలి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు గ్రామస్తులు స్వచ్ఛందంగా హారతులతో, బోనాలతో, కోలాటాలతో, డీజేలతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గెలిచిన సంవత్సర కాలంలోనే రూ.570 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు, ఆ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో 40 నుంచి 50 లక్షల రూపాయలతో సి సి రోడ్లు నిర్మించినట్టు తెలిపారు. ఈ సంవత్సర కాలంలోనే నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. మునుగోడు నియోజకవర్గంలో నిర్మిస్తున్న లక్ష్మణ పురం, చర్ల గూడెం ప్రాజెక్టులు పూర్తి కావాలి అంటే తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవి బాధ్యతలను చేపట్టాలన్నారు. రాష్ట్రప్రభుత్వ ఏర్పాటు చేస్తే ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా తో ఏదైనా ప్రమాదం సంభవిస్తే రూ 500000లు, 400రూ గ్యాస్ సిలిండర్ 15 లక్షల వరకు ఆరోగ్య రక్షణ సౌభాగ్య లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు రూ 3000 భృతి, రైతుబంధు సహాయం 16,000 లు ఆసరా పెన్షన్లు 5 వేలకు దివ్యాంగులకు 6000 రూపాయలు పెంచుతున్నట్లు పెంచుతున్నట్లు తెలిపారు.



## "సంస్థాన్ "లో విస్తృతంగా బీ ఆర్ ఎస్ ఇంటింటికి ప్రచారం

### మునుగోడు లో మళ్ళీ కూసుకుంట్ల దే విజయం

### బీ ఆర్ ఎస్ నాయకుడు రాసాల వెంకటేష్ సాగర్

వార్త మిర్రర్ - సంస్థాన్ నారాయణపురం : మునుగోడులో మళ్ళీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని బిఆర్ఎస్ నాయకుడు రాసాల వెంకటేష్ సాగర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం గ్రామంలో రాసాల వెంకటేష్ సాగర్ ఆధ్వర్యంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ, కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ సాగర్ మాట్లాడుతూ... సంస్థాన్ నారాయణపురం లోని అంతర్గత రోడ్లన్నింటినీ సీసీ రోడ్లుగా మలిచిన ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలా?, లేకపోతే నియోజకవర్గాన్ని ప్రజలని పట్టించుకోని అభ్యర్థిని ఎన్నుకుంటారా అని ప్రశ్నించారు. సంస్థాన్ నారాయణపురం పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు కేటీఆర్ రోడ్ షో



ముషీరాబాద్/అంబర్‌పేట, నవంబర్ 26 : శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గం ఎన్నికల ప్రచార కార్యదర్శులు వి.సుధాకర్‌గుప్త, ముచ్చకుర్తి ప్రభాకర్, వివేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్‌కు మద్దతుగా రోడ్ షో నిర్వహించి, కార్నర్ మీటింగ్‌లలో ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు.



## ఐపీఎల్ ఫ్రాంచైజీలు వదులుకున్న ఆటగాళ్లు వీళ్లే..

### హార్దిక్ పాండ్యాపై క్లారిటీ వచ్చేసింది

వన్డే వరల్డ్ కప్ 2023 టోర్నీ ముగిసిన కొన్ని రోజుల్లోనే ఐపీఎల్ ఫీవర్ మొదలైంది. వచ్చే ఏడాది జరగబోయే ఐపీఎల్ సీజన్ ఎలా ఉండబోతోంది? అసలు ఏయే ఫ్రాంచైజీలు ఎవరెవరిని వదులుకున్నారు? ఎవర్ని రిటైన్ చేసుకున్నారు? అనే ప్రచారం స్టార్ట్ అయ్యింది. ఈ క్రమంలోనే ఓ సంచలన రూమర్ బాగా వైరల్ అయ్యింది. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తిరిగి ముంబై ఇండియన్స్ జట్టులోకి రానున్నాడని, అందుకోసం ఆ ఫ్రాంచైజీ అతనికి ఏకంగా రూ.15 కోట్లు సమర్పించిందని ప్రచారం జరిగింది. అంతేకాదు.. రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యా ముంబై జట్టుకి నాయకత్వం వహించబోతున్నాడనే టాక్ నడిచింది. బహుశా రోహిత్ గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లొచ్చు? లేదా అతడు మొత్తానికే పక్కకు తప్పుకోవచ్చన్న ఊహాగానాలు కూడా చక్కర్లు కొట్టాయి. కానీ.. అదంతా పచ్చి అబద్ధమని తేలిపోయింది. వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్ కోసం రిటెన్షన్/రిలీజ్ ఆటగాళ్ల ప్రకటన కార్యక్రమంలో భాగంగా.. హార్దిక్ పాండ్యా ముంబై జట్టులోకి వెళ్లడం లేదని, గుజరాత్ జట్టుకే కెప్టెన్సీ వహించనున్నట్టు వెల్లడైంది. అటు.. ముంబై ఇండియన్స్ సైతం రోహిత్ శర్మనే కెప్టెన్ అని స్పష్టం చేసింది. అయితే.. పలు జట్ల మధ్య మాత్రం ఆటగాళ్ల ట్రేడింగ్ జరిగింది. కీలకమైన ఆటగాళ్లను కొన్ని జట్లు ఇచ్చుపుచ్చుకున్నాయి. ఇదే సమయంలో.. కొందరు ఆటగాళ్లను ఆయా ఫ్రాంచైజీలు విడుదల చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అయితే ఏకంగా 11 ఆటగాళ్లని విడుదల చేసింది. ఇలా పలు జట్లు షాకింగ్ నిర్ణయాలు తీసుకున్నాయి. ఇందుకు సంబంధించిన జాబితాను ఐపీఎల్ నిర్వాహకులు అధికారికంగా విడుదల చేశారు. ఈ ఆటగాళ్లకు సంబంధించిన ఐపీఎలం వేలం డిసెంబర్ 19వ తేదీన జరగనుంది.

# కుర్రాళ్లు కుమ్మేశారు

**భారత్ ఆల్‌రౌండ్ షో**

**రెండో టీ20లోనూ ఆసీస్ ఓటమి**

**రుతురాజ్, జైస్వాల్, ఇషాన్ అర్ధసెంచరీలు**

**అదరగొట్టిన బౌలర్లు**





తిరువనంతపురం: బ్యాటింగ్‌లో బ్రహ్మాండం.. బౌలింగ్‌లో భీకరం.. ఫీల్డింగ్‌లో ఫెంటాస్టిక్.. ఇలా అన్ని విభాగాల్లోనూ అదుర్స్ అనిపించే ఆటతీరుతో యువ భారత్ మెరిసింది. ఫలితంగా ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో భారత్ 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్.. రుతురాజ్ గైక్వాడ్ (43 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 58), యశస్వీ జైస్వాల్ (25 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 53), ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 52) తుఫాన్ ఇన్నింగ్స్ ధాటికి 20 ఓవర్లలో 4 వికెట్లకు 235 పరుగులు చేసింది. ఎల్లిసకు మూడు వికెట్లు దక్కాయి. భారత బౌలర్లు సమష్టిగా చెలరేగడంతో భారీ ఛేదనలో ఆసీస్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 191 పరుగులకే పరిమితమైంది. స్టొయినిస్ (25 బంతుల్లో 2 ఫోర్లు 4 సిక్సర్లతో 45), మాథ్యూ వేడ్ (23 బంతుల్లో ఓ ఫోర్, 4 సిక్సర్లతో 42 నాటౌట్), టిమ్ డేవిడ్ (22 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 37) ఫర్వాలేదనిపించారు. రవి బిష్ణోయ్, ప్రసిద్ధ్‌లకు మూడేసి వికెట్లు లభించాయి. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా యశస్వీ జైస్వాల్ నిలిచాడు. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 2–0కి చేరింది.

ఆ ఇద్దరు మినహా..: భారీ ఛేదనకు దిగిన ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టొయినిస్, డేవిడ్ పోరాటం మినహా చెప్పుకోవడానికేమీ లేదు. మంచు ప్రభావం ఉన్నా భారత బౌలర్ల ధాటికి పవర్‌ప్లేలోనే ఆ జట్టు మూడు వికెట్లు కోల్పోయింది. ఎదురుదాడికి దిగే యత్నంలో ఓపెన్ మాథ్యూ షార్ట్ (19), ఇన్‌గ్లిస (2).. స్పిన్నర్ బిష్ణోయ్‌కు వరుస ఓవర్లలో వికెట్లు సమర్పించుకున్నారు. మిడాన్ నుంచి వెనక్కి పరిగెడుతూ తిలక్ అందుకున్న సూపర్ క్యాచ్‌తో ఇన్‌గ్లిస వెనుదిరిగాడు. ఇక అత్యంత ప్రమాదకర మ్యాక్స్‌వెల్ (12)ను అక్షర్, స్మిత్ (19)ను ప్రసిద్ధ్ అవుట్ చేయడంతో 58/4 స్కోరుతో జట్టు దీనస్థితిలో నిలిచింది. కానీ ఈ దశలో స్టొయినిస్, డేవిడ్ భారీ షాట్లతో బెంబేలెత్తించారు. తొమ్మిదో ఓవర్‌లో స్టొయినిస్ 6,6.. తర్వాతి ఓవర్‌లో డేవిడ్ 4,4,4,6తో ఉత్కంఠ పెరిగింది. 12వ ఓవర్‌లోనూ స్టొయినిస్ 6,6,4తో జట్టు ఛేదన వైపు వేగంగా సాగుతుందనిపించింది. కానీ బిష్ణోయ్ ఓవర్‌లో డేవిడ్.. ఆ వెంటనే స్టొయినిసను ముకేశ్ అవుట్ చేయడంతో ఆసీస్ పూర్తిగా ఆశలు వదులుకుంది. ఐదో వికెట్‌కు 38 బంతుల్లోనే ఈ జోడీ 81 పరుగులు జత చేసింది. చివర్లో కెప్టెన్ వేడ్ మెరుపు ఆట ఓటమి అంతరాన్ని తగ్గించింది.

అందరూ బాదేశారు: స్లో పిచ్.. పరుగులు కష్టమే అన్న చోట భారత స్కోరు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఓపెనర్లు యశస్వీ తుఫాన్ ఆరంభానికి రింకూ సింగ్ ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో స్కోరు సునాయాసంగా 220 దాటేసింది. అటు రుతురాజ్, ఇషాన్, కూడా చెలరేగడంతో ఆసీస్ బౌలర్లు చేష్టలుడిగిపోయారు. యశస్వీ తన సహజశైలిలో బ్యాట్ ఝుళిపించడంతో పవర్‌ప్లేలోనే జట్టు స్కోరు 77కి చేరింది. ఆరంభంలో రుతురాజ్ సంయమనం ప్రదర్శించగా.. మరో ఎండ్‌లో జైస్వాల్ విశ్వరూపమే చూపాడు. అబాట్ వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే అతను వరుసగా 4,4,4,6,6తో 24 పరుగులు రాబట్టగా.. ఆరో ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో 24 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. కానీ అదే ఓవర్‌లో యశస్విని ఎల్లిస్ అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 77 పరుగులు మెరుపు భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత ఇషాన్, రుతురాజ్ నెమ్మదించడంతో మూడు ఓవర్లపాటు బౌండరీ లేకపోయింది. 14వ ఓవర్‌లో ఇషాన్ 6,4.. రుతురాజ్ 6తో 23 పరుగులతో స్కోరు మళ్లీ దూసుకెళ్లింది. తర్వాతి ఓవర్‌లో ఇషాన్ రెండు సిక్సర్లతో విరుచుకుపడి 29 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. చివరకు అతడిని స్టొయినిస్ అవుట్ చేయడంతో రెండో వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఇక, తానెదుర్కొన్న తొలి బంతినే డీప్ మిడ్‌స్క్వేర్ వైపు సిక్సర్ బాదిన సూర్యకుమార్ (19) త్వరగానే నిష్క్రమించినా.. ఫినిషర్ బాయ్ రింకూ సింగ్ ధాటిని కొనసాగించాడు. 19వ ఓవర్‌లో అతను 4,6,4,4,6తో 25 రన్స్ రాబట్టడంతో స్కోరు 200 దాటేసింది. ఆఖరి ఓవర్‌లో సిక్సర్ బాదాక రుతురాజ్ నిష్క్రమించగా.. తిలక్ (7 నాటౌట్) సిక్సర్, రింకూ ఫోర్‌తో మరో 20 పరుగులు సమకూరాయి. మొత్తంగా చివరి 7 ఓవర్లలో జట్టు 111 పరుగులు సాధించడం విశేషం.

### స్కోరుబోర్డు

భారత్: యశస్వీ జైస్వాల్ (సి) జంపా (బి) ఎల్లిస్ 53, రుతురాజ్ (సి) డేవిడ్ (బి) ఎల్లిస్ 58, ఇషాన్ (సి) ఎల్లిస్ (బి) స్టొయినిస్ 52, సూర్యకుమార్ (సి) స్టొయినిస్ (బి) ఎల్లిస్ 19, రింకూ (నాటౌట్) 31బీ తిలక్ (నాటౌట్) 7బీ ఎక్స్‌ట్రాలు: 15బీ మొత్తం: 20 ఓవర్లలో 235/4బీ వికెట్ల పతనం: 1–77, 2–164, 3–189, 4–221బీ బౌలింగ్: స్టొయినిస్ 3–0–27–1, ఎల్లిస్ 4–0–45–3, మ్యాక్స్‌వెల్ 2–0–38–0, అబాట్ 3–0–56–0, జంపా 4–0–33–0, తన్వీర్ 4–0–34–0.

ఆస్ట్రేలియా: స్మిత్ (సి) జైస్వాల్ (బి) ప్రసిద్ధ్ 19, షార్ట్ (బి) బిష్ణోయ్ 19, ఇన్‌గ్లిస (సి) తిలక్ (బి) బిష్ణోయ్ 2, మ్యాక్స్‌వెల్ (సి) జైస్వాల్ (బి) అక్షర్ 12, స్టొయినిస్ (సి) అక్షర్ (బి) ముకేశ్ 45, టిమ్ డేవిడ్ (సి) రుతురాజ్ (బి) బిష్ణోయ్ 37, వేడ్ (నాటౌట్) 42, అబాట్ (బి) ప్రసిద్ధ్ 1, ఎల్లిస్ (బి) ప్రసిద్ధ్ 1, జంపా (బి) అర్ష్‌దీప్ 1, తన్వీర్ సంఘా (నాటౌట్) 2బీ ఎక్స్‌ట్రాలు: 10బీ మొత్తం: 20 ఓవర్లలో 191/9బీ వికెట్ల పతనం: 1–35, 2–39, 3–53, 4–58, 5–139, 6–148, 7–149, 8–152, 9–155బీ బౌలింగ్: అర్ష్‌దీప్ 4–0–46–1, ప్రసిద్ధ్ కృష్ణ 4–0–41–3, బిష్ణోయ్ 4–0–32–3, అక్షర్ 4–0–25–1, ముకేశ్ 4–0–43–1.